# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | ఆదివారం | 21-12-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:333 | పేజీలు: 4 | వెల: రూ.1/-





## కోడిగుడ్లలో క్యాన్సర్ కారకాలు?

కోడిగుడ్లలో క్యాన్సర్ కారకాలు ఉన్నాయంటూ ఇటీవలి కాలంలో వస్తున్న ఆందోళనలపై కేంద్ర ప్రభుత్వ అధీనంలోని భారత ఆహార భద్రత మరియు ప్రమాణాల ప్రాధికార సంస్థ స్పష్టత ఇచ్చింది. దేశంలో విక్రయించే కోడిగుడ్లు మానవ వినియోగానికి పూర్తిగా సురక్షితమని శనివారం ఒక ప్రకటనలో తేల్చిచెప్పింది.



## సిరియాలో అమెరికా వైమానిక దాడులు

- ఐసిస్ కేంద్రాలే టార్గెట్
- 70కి పైగా దాడులతో ఉగ్రవాద శిబిరాల్లో బీభత్సం సృష్టించిన ఎయిర్ ఫోర్స్
- అమెరికా ఆపరేషన్ 'హాక్ఐ'.. భారీ సంఖ్యలో ఉగ్రవాదులు హతం!

డిసెంబర్20,(నిజం చెప్పుతాం)

సిరియాలోని ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా అమెరికా సైన్యం భారీ ఎత్తున ప్రతీకార దాడులు నిర్వహించింది. శనివారం తెల్లవారుజామున అమెరికా సెంట్రల్ కమాండ్ నేతృత్వంలో జరిగిన ఈ వైమానిక దాడులు ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశాయి. సిరియాలోని ఎడారి ప్రాంతాల్లో ఉన్న ఐసిస్ శిక్షణ కేంద్రాలు, ఆయుధ గిడ్డంగులు మరియు కమ్యూనికేషన్ కేంద్రాలపై అమెరికా యుద్ధ విమానాలు విరుచుకుపడ్డాయి. '



## ఇతర మతాలను కించపరిస్తే
# కఠిన చర్యలు
### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న రేవంత్ రెడ్డి
- డిసెంబర్ నెల కాంగ్రెస్ పార్టీకి ఎంతో కీలకమన్న ముఖ్యమంత్రి
- వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో హేట్ రేట్ చట్టం తీసుకువస్తామని వెల్లడి
- ప్రజలు నచ్చిన మతాన్ని ఆచరించవచ్చు
- మైనారిటీల సంక్షేమం అనేది దయ కాదు - మైనార్టీల హక్కు
- యేసు ప్రభువు బోధనలే మాకు స్ఫూర్తి

హైదరాబాద్,డిసెంబర్20,(నిజం చెపుతాం)

ఇతర మతాలను ఎవరైనా కించపరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో హేట్ రేట్ చట్టం ప్రవేశపెడతామని వెల్లడించారు. ఎవరి మతాన్ని వారు ఆచరించే స్వేచ్ఛను తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. ఇటీవల కర్ణాటక ప్రభుత్వం ఇతర మతాలను కించపరచకుండా చట్టాన్ని సవరించిందని గుర్తు చేశారు. క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటున్నామంటే సోనియా గాంధీ పాత్ర, త్యాగం ఉందని అన్నారు. డిసెంబర్ నెల కాంగ్రెస్ పార్టీకి చాలా కీలకమైనదని ఆయన అన్నారు.

## అమరావతిలో వీఐటీ-ఏపీలో 'జెన్ జెడ్'
# సబ్ పోస్టాఫీస్ ప్రారంభం

- కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం
- ఎన్ఐడీ సహకారంతో ప్రత్యేకంగా విద్యార్థుల కోసం రూపకల్పన



అమరావతి,డిసెంబర్20,(నిజం చెపుతాం)

ఇండియా పోస్టు ఆధునికీకరణ దిశగా మరో కీలక అడుగు పడింది. అమరావతిలోని వీఐటీ-ఏపీ యూనివర్సిటీ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన 'జెన్ జెడ్' సబ్ పోస్టాఫీస్‌ను కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ శనివారం ప్రారంభించారు. దేశవ్యాప్తంగా క్యాంపస్‌లలో పోస్టల్ వ్యవస్థను ఆధునికీకరించే కార్యక్రమంలో భాగంగా ఈ కొత్త పోస్టాఫీస్‌ను అందుబాటులోకి తెచ్చారు.

## ఈ నెల 26 నుంచి పరిహారం

- విమానాల రద్దుతో ఇబ్బందిపడ్డ ప్రయాణికులకు ఇండిగో పరిహారం
- అదనంగా రూ.10,000 ట్రావెల్ వోచర్




న్యూఢిల్లీ,డిసెంబర్20,(నిజం చెపుతాం)

ఇటీవల విమానాలను భారీగా రద్దు చేసి ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన ఇండిగో ఎయిర్‌లైన్స్, వారికి పరిహారం చెల్లించేందుకు ముందుకొచ్చింది. ఈ నెల 3, 4, 5 తేదీల్లో విమానాశ్రయాల్లో గంటల తరబడి చిక్కుకుపోయిన ప్రయాణికులకు ఈ నెల 26 నుంచి రూ.10,000 విలువైన ట్రావెల్ వోచర్లను జారీ చేయనుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెల్లించాల్సిన రూ.5,000 నుంచి రూ.10,000 పరిహారానికి ఇది అదనం. విమానయాన శాఖ కార్యదర్శి సమీర్ సిన్హా అధ్యక్షతన జరిగిన ఉన్నత స్థాయి సమీక్షలో ఈ నిర్ణయం తీసుకున్నారు.



## తాజ్ మహల్ ను కమ్మేసిన
# పొగమంచు

- వ్యూ పాయింట్ నుంచి అస్సలు కనిపించని తాజ్
- సోషల్ మీడియాలో వైరల్ గా మారిన వీడియో
- తాజ్ ఎక్కడుందంటూ కామెంట్లు పెడుతున్న యూజర్లు

న్యూఢీల్లీ,డిసెంబర్20,(నిజం చెపుతాం)

ఉత్తర భారతాన్ని పొగమంచు కమ్మేసింది. పలు నగరాల్లో ఉదయం వేళ దట్టమైన పొగమంచు అలముకుంటోంది. రెండు మూడు అడుగుల దూరంలో ఎదురుగా ఏముందో కూడా కనిపించని పరిస్థితి నెలకొంది. ఆగ్రాలోని తాజ్ మహల్ ను సందర్శించిన పర్యాటకులు పొగమంచు కారణంగా తాజ్ అందాలను చూడలేకపోతున్నామని వాపోతున్నారు.

## రేవంత్ రెడ్డికి హనీమూన్ ముగిసింది

- కేసీఆర్ బహిరంగ సమావేశాలపై నేడు నిర్ణయిస్తామని వెల్లడి
- రేవంత్ రెడ్డిని మాత్రం తాను ఫుట్‌బాల్ ఆడుకుంటానని వ్యాఖ్య
- తాను ఫెయిల్యూర్ లీడర్‌ను కాదన్న కేటీఆర్



హైదరాబాద్,డిసెంబర్20,(నిజం చెపుతాం)

రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి హనీమూన్ ముగిసిందని ఇక కేసీఆర్ ప్రజల్లోకి వస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్ రేపు అన్ని విషయాలపై పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేస్తారని తెలిపారు. కేసీఆర్ బహిరంగ సమావేశాలపై రేపటి సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

## తెలుగువారి ఆత్మ గైరవం
# కాపాడుకోందాం

- ప్రత్యేకించి పొట్టి శ్రీరాములు పేరుమీద"అమరజీవి" జలధార పెట్టడానికి కారణం అదే..!
- ఉమ్మడి తూర్పుగోదావరి లో జరిగిన సభలో ఉప ముఖ్యమంత్రి పవన్ వెల్లడి..

నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో):




ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా, నిడదవోలు నియోజకవర్గం, పెడవలి లో జరిగిన భాహిరంగ సభలో ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తెలుగువారి ఆత్మ గైరవం కాపాడుకోవడం కోసమే,ప్రత్యేకించి అమరజీవి పొట్టి శ్రీరాములు పేరుమీద "జలధార"పేరుతో పేరు పెట్టడం జరిగిందని పేర్కొన్నారు. నాకు చాలా ఇష్టమైన నాయకులు మన తెలుగునాట బూర్గుల రామకృష్ణారావు.



## టీటీడీకి ఇండియన్ బ్యాంక్ భారీ విరాళం

- అలిపిరి చెక్ పోస్ట్ వద్ద లగేజీ స్కానర్ ఏర్పాటు కోసం విరాళం
- రూ.37,97,508 డీడీ అధికారులకు అందజేత
- టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరికి డీడీ అందించిన బ్యాంకు ప్రతినిధులు

అమరావతి,డిసెంబర్20,(నిజం చెప్పుతాం)

తిరుమల శ్రీవారి దర్శనార్థం విచ్చేసే భక్తుల భద్రతను మరింత పటిష్ఠం చేసేందుకు ఇండియన్ బ్యాంక్ ముందుకు వచ్చింది. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)కు రూ.37,97,508 విరాళాన్ని అందజేసింది. అలిపిరి చెక్ పోస్ట్ వద్ద భక్తుల లగేజీని తనిఖీ చేసేందుకు అత్యాధునిక సెక్యూరిటీ స్కానర్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ నిమిత్తం ఇండియన్ బ్యాంక్ ఈ విరాళాన్ని అందించింది.

## బెంగాల్‌లో ప్రతికూల వాతావరణం

- వాతావరణం అనుకూలించకపోవడం తో తాహెర్‌పూర్‌లో దిగలేకపోయిన హెలికాప్టర్
- కాసేపు అక్కడే చక్కర్లు కొట్టి కోల్‌కతాకు తిరిగి వచ్చిన హెలికాప్టర్
- నాడియా జిల్లా కార్యక్రమంలో వర్చువల్‌గా ప్రసంగించిన ప్రధాని మోదీ

డిసెంబర్20,(నిజం చెపుతాం)



పశ్చిమ బెంగాల్‌లో ప్రతికూల వాతావరణం కారణంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ వెనక్కి మళ్లించారు. ఆయన నాడియాలో జరిగిన ర్యాలీలో ప్రసంగించాల్సి ఉండగా, వాతావరణం అనుకూలించకపోవడంతో హెలికాప్టర్ తాహెర్‌పూర్ హెలిప్యాడ్‌లో దిగలేక కోల్‌కతా విమానాశ్రయానికి తిరిగి వచ్చింది. హెలికాప్టర్ హెలిప్యాడ్ వద్ద దిగడానికి అక్కడే కొద్దిసేపు చక్కర్లు కొట్టినప్పటికీ ఫలితం లేకపోవడంతో తిరిగి వచ్చిందని అధికారులు తెలిపారు. ఉత్తర భారతాన్ని పొగమంచు కమ్మేయడంతో ఈ పరిస్థితి తలెత్తిందని అధికారులు పేర్కొన్నారు.

## పంచాయతీ ఎన్నికల ఎఫెక్ట్

- 16 మంది ఎమ్మెల్యేలపై రేవంత్ రెడ్డి అసహనం
- రెబల్స్‌తో సమన్వయం చేయలేకపోయారంటూ ఎమ్మెల్యేలపై ముఖ్యమంత్రి ఆగ్రహం
- బంధువులను అభ్యర్థులుగా నిలబెట్టడంపై అసహనం



హైదరాబాద్,డిసెంబర్20,(నిజం చెపుతాం)

పంచాయతీ ఎన్నికల్లో సరిగ్గా పని చేయలేదంటూ 16 మంది ఎమ్మెల్యేలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం టెలికాన్ఫరెన్స్ నిర్వహించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ తదితరులు సమావేశానికి హాజరయ్యారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలపై చర్చించారు.

# యూరియా బుకింగ్ యాప్ ద్వారా.. యూరియా కొనుగోలు చేయడం సులభతరం





**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**- పెద్దపల్లి పట్టణం లోని జెండా రోడ్డు వద్ద మహేష్ ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేసిన కలెక్టర్**

రామగుండం డిసెంబర్ 20,( నిజం న్యూస్)యూరియా బుకింగ్ యాప్ ద్వారా..యూరియా కొనుగోలు చేయడం సులభతరం అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద గల మహేష్ ఫెర్టిలైజర్స్ ఎరువుల షాపును జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా..తనిఖీ చేశారు. ఈ సందర్భంగా..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,యూరియా లభ్యతపై రైతులకు ఎటువంటి అనుమానాలు, అపోహలు అవసరం లేదని,ప్రతి రైతుకు అవసరమైన మేర యూరియా అందుబాటులో..ఉందని కలెక్టర్ తెలిపారు.యూరియా ప్రతి రైతుకు చేరాలని ఉద్దేశంతో జిల్లాలో యూరియా ట్రాకింగ్ యాప్ సిద్ధం చేశామని కలెక్టర్ తెలిపారు. గత నెల రోజుల నుండి యాప్ ద్వారా..ఎరువుల విక్రయాలు జిల్లాలో పర్యవేక్షించామని కలెక్టర్ తెలిపారు.మనం అనుసరించిన విధానాన్ని పరిశీలించిన ప్రభుత్వం మరింత మెరుగ్గా యూరియా బుకింగ్ యాప్ ప్రవేశ పెట్టిందని అన్నారు.ఓలా,ఉబర్ వంటి యాప్ లలో టాక్సీ ఎలా బుక్ చేస్తామో,అదేవిధంగా.. సులభంగా ఇంటి నుంచే యూరియా బుక్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.రైతులు తమ ఇంటి వద్ద నుంచి యూరియా బుక్ చేసుకుని ఎరువుల షాప్ కు, స్వయంగా వచ్చి లేదా ఇతరులతో తమ బుక్ చేసుకున్న బస్తాల వివరాలు,ఓటిపి చెప్తే షాప్ యజమానులు యూరియా సరఫరా చేస్తారని,ఈ యాప్ ఉపయోగించడం వల్ల రైతుల సమయం వృధా కాదని,లైన్లలో నిలబడకుండా సరైన సమయంలో వచ్చి యూరియా తీసుకువెళ్లచ్చని అన్నారు.యాప్ విధానం ద్వారా, రైతులు అవసరానికి మించి యూరియా తీసుకొని వెళ్లి స్టాక్ పెట్టుకోవడం నియంత్రించవచ్చని,చిన్న సన్న కారు రైతులకు ఎటువంటి యూరియా కొరత రాకుండా ఉంటుందని తెలిపారు.రైతులు తమ వ్యవసాయ భూమి వివరాలు తమకు ఎంత యూరియా అవసరమంటుందో ఇంకా ఎన్ని కావాలో అనే అంశాలు ఈ యాప్ లో నమోదవుతాయని కలెక్టర్ తెలియజేశారు.రైతులు ఈ యాప్ ను ఉపయోగించడం సులభంగా ఉంటుందని ప్రతి ఒక్కరు యాప్ ఉపయోగించుకొని యూరియా కొనుగోలు చేయాలని ఆప్ ఉపయోగించడంలో.. ఏదైనా సమస్యలు ఏర్పడితే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో..జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్,ఏ. ఓ.లు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.


# స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రారంభోత్సవం





రామగుండం డిసెంబర్ 20, (నిజం న్యూస్) వీర్లపల్లి కోక్కిరాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో..సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ప్రభుత్వ సంస్థ జీడికే శ్రీనివాసరావు 7 ఎల్ ఈ పి కమ్యూనిటీ డెవలప్మెంట్ అండ్ పి హెచ్ కమిట్మెంట్ నిధుల ద్వారా..స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎస్ ఓ 2 జి.ఎం రాములు జి.ఎం పర్సనల్ అరవింద్ రావు వేణు మేనేజర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా.. మాట్లాడుతూ,ఈ కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని వీర్లపల్లి సంబంధించిన మహిళలు అందరు సద్వినియోగం పరుచుకోవాలని దీని ద్వారా,కూటికలు మరియు డైలీ ఉపయోగించుకునే క్యారీ బ్యాగ్స్( సంచులు) నేర్చుకోవాలని ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవాలని వారు ఈ సందర్భంగా, తెలియజేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో..మున్సిపల్ వైస్ చైర్మన్ బోల్లపల్లి రాయమల్లు గౌడ్,కందుల సతీష్ మాజీ కార్పొరేటర్, ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో..గ్రామ మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

# గోదావరిఖని నుండి అరుణాచలం- రామేశ్వరంకి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సుల సౌకర్యం



రామగుండం డిసెంబర్ 20,( నిజం న్యూస్) సమస్త ప్రయాణీకులకు తెలియజేయునది ఏమనగా..తేది: 23.12.2025 రోజున, గోదావరిఖని,పెద్దపల్లి మరియు కరీంనగర్ నుండి అరుణాచలం-రామేశ్వరంకు ప్రత్యేకంగా సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటుచేయనైనది. తేది:23.12.2025 రోజు మద్యాహ్నం గం.01:00 లకు గోదావరిఖని నుండి, బయలుదేరే ఈ బస్సు కాణిపాకం, అరుణాచలం,శ్రీరంగం, పళని,పాతాలశంభు, మధురై,రామేశ్వరం, విష్ణుకంచి,శివకంచి మరియు జోగులాంబ,ఈ పది యాత్రలు దర్శనం అనంతరం తిరిగి 29.12.2025 నాడు గోదావరిఖనికి చేరుకుంటుంది.ఈ యొక్క సర్వీసులకు,90004 నంబర్ తో..రిజర్వేషన్ లో ఉంచబడినవి.ఈ ప్రయాణానికి చార్జి పెద్దలకు,రూ.8,000 పిల్లలకు,రూ.6,000 గా.. నిర్ణయించబడినది. మరిన్ని వివరాలకు సెల్. 7382847596, 7013504982 నంబర్లను సంప్రదించండి.కావున భక్తులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోగలరని మనవి.టిక్కట్లను %షషష్.స్త్రంతీషఎబం.ఱఅ% వెబ్సైట్ లో బుక్ చేసుకోగలరు.

# చదువు ద్వారానే భవిష్యత్తుకు బంగారు బాట





**- బీసీ బాలికల పాఠశాలలో పుస్తకాల బహుకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహణ**
**- ముఖ్య అతిథిగ లీడ్ గ్రామీణ గ్రంథాలయాల వ్యవస్థాపకుడు కాసుల రవికుమార్**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి డిసెంబర్ 20(నిజం న్యూస్)నర్సంపేట పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో లీడ్ లైబ్రరీ ఆధ్వర్యంలో, బ్లూమ్ విత్ బుక్స్ వారి సహకారంతో నిర్వహించిన పుస్తకాల బహుకరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం విద్యార్థినుల్లో చదువు పట్ల ఆసక్తిని పెంపొందించే విధంగా ఉత్సాహభరితంగా సాగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన లీడ్ గ్రామీణ గ్రంథాలయాల వ్యవస్థాపకులు, విద్యావేత్త శ్రీ కాసుల రవికుమార్ మాట్లాడుతూ,“పుస్తకమే మనిషికి నిజమైన మిత్రుడు. చదువుతో ఆలోచనా శక్తి పెరుగుతుంది. అదే విద్యార్థినుల జీవితాలకు దిశానిర్దేశం చేసి, భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుంది” అని అన్నారు. బాలికలు రోజూ పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకొని జ్ఞానంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.గతంలో ఈ పాఠశాలకు అందించిన పుస్తకాలను విద్యార్థినులు సద్వినియోగం చేసుకొని చదువుల్లో మెరుగైన ప్రతిభ కనబరుస్తున్నందున, వారి ప్రోత్సాహార్థంగా మరిన్ని పుస్తకాలను అందజేశామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో గ్రంథాలయాల ద్వారా విద్యను విస్తరించడమే లీడ్ లైబ్రరీ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి రాజేశ్వరి, లైబ్రేరియన్ అనూష, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పుస్తకాల బహుకరణ కార్యక్రమం విద్యార్థినుల్లో చదువు పట్ల మరింత ఉత్సాహాన్ని నింపిందని నిర్వాహకులు తెలిపారు

# అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక భరోసా..



రామగుండం డిసెంబర్ 20,( నిజం న్యూస్)రామగుండంస్థానిక 30వ డివిజన్ మల్లికార్జున్ నగర్లో ఇటీవల షార్ట్ సర్క్యూట్ కారణంగా..జరిగిన అగ్ని ప్రమాదంలో తీవ్రంగా నష్టపోయినకొట్టం సుజాత,రాజేష్ కి,రూ.10,000 నగదు ఆర్థిక సహాయం అందజేశారు.కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు నెలకంటి రాము.ఈ సందర్భంగా యువ నాయకుడు నెలకంటి రాము మాట్లాడుతూ,“అగ్ని ప్రమాదంలో ఇల్లు, సామాన్లు కోల్పోయిన కుటుంబాల బాధ మన అందరిదీ.ఇటువంటి విపత్కర పరిస్థితుల లో..ప్రజల పక్కన నిలబడటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం.రామగుండం ఎమ్మెల్యే ఎల్లప్పుడూ ప్రజల కష్టాలను దగ్గరుండి చూసే, ప్రజానాయకులు.ఆయన ఆదేశాల మేరకే,బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందజేశాము.ఈ సహాయం తాత్కాలికమే అయినప్పటికీ,బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా అన్ని విధాలా ఆదుకునే బాధ్యతను మేము తీసుకుంటున్నాం.అగ్ని ప్రమాదంలో నష్టపోయిన కుటుంబానికి ప్రభుత్వం నుంచి రావాల్సిన నష్టపరిహారం,ఇతర సంక్షేమ పథకాలు అందేలా అధికారులతో మాట్లాడి పూర్తి సహకారం అందిస్తాం.ప్రజల కష్టాల్లో పక్కన నిలబడే నాయకత్వమే నిజమైన రాజకీయమని, మాటలకే పరిమితం కాకుండా చేతల్లో చూపించడమే కాంగ్రెస్ పార్టీ విధానమని తెలిపారు.మల్లికార్జున్ నగర్ ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటామని,ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకునేలా అధికార యంత్రాంగంపై ఒత్తిడి తీసుకొస్తామని” ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో..కాంగ్రెస్ పార్టీ 30వ డివిజన్ అధ్యక్షులు పంజాల ఆంజనేయులు,వడ్ల సంఘం అధ్యక్షుడు నారాయణ,మహిళా అధ్యక్షురాలు కనకలక్ష్మి,ఎస్సీ సెల్ అధ్యక్షుడు రామ్కీ,యూత్ అధ్యక్షులు బొంత వెంకటేష్నాయకులు దాసరి దుర్గా,మిరిమిడి రాకేష్, గొల్ల రాజన్న,నూకల అభిషేక్,ఎరుకల సునీల్,దేవరకొండ నరసింహ చారి,పాడేటి రాములు, పాండురంగారావు, తోటపల్లి పుల్లయ్య,చీకట్ల కనకయ్య, బ్రహ్మంమరియు మల్లికార్జున్ నగర్ ప్రజలు పెద్ద సంఖ్యలో.. పాల్గొన్నారు.

# కోల్ బెల్ట్ ఏరియా చిరు వ్యాపారుల సంఘం గౌరవ అధ్యక్షులుగా..వ్యాల్ల హరీష్ రెడ్డి





**- చిరు వ్యాపారులకు అండగా నిలుస్తా..!**
**- కాలుష్య కోరల నుండి నగరాన్ని కాపాడుకుందాం.. వ్యాల్ల హరీష్ రెడ్డి.**

రామగుండం డిసెంబర్ 20,(నిజం న్యూస్)కోల్ బెల్ట్ ఏరియా చిరు వ్యాపారుల సమావేశం శనివారం గోదావరిఖని స్వాగత్ గార్డెన్లో నిర్వహించారు.ఈ సమావేశంలో..గౌరవ అధ్యక్షులుగా బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,వీహెచ్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అలాగే అధ్యక్షులుగా ఎస్ కె మొయినుద్దీన్, ఉపాధ్యక్షులుగా ఎస్ డి ఇస్మాయిల్ బాబా, ముఖ్య సలహాదారులుగా ఎండి జాహిద్ పాష, ప్రధాన కార్యదర్శిగా ఎస్.కె కిషన్ సింగ్, కోశాధికారిగా ఎండి ముజాహిద్, సలహాదారులుగా.. బూరుగు వంశీకృష్ణ, సంయుక్త కార్యదర్శి తిరుపతి,కార్యవర్గ సభ్యులుగా నయీమ్, అంకుష్,తాళ్లపల్లి సమ్మయ్య, సందీప్, ఎస్ డి ఇమామ్,ఎండి సాహిత్ లను ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు, కార్యవర్గాన్ని అతిధులు సత్కరించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు హరీష్ రెడ్డి మాట్లాడుతూ..కార్మిక రంగ క్షేత్రంలో గత రెండు మూడు దశాబ్దాలుగా చిరు వ్యాపారం చేసుకుంటున్న మీ వ్యాపారాలకు ప్రస్తుతం జరుగుతున్న దౌర్జన్యాలకు అండగా, నిలుస్తానని పేర్కొన్నారు.మీకు ఎలాంటి ఆపద వచ్చినా నేను గాని వీహెచ్ ఆర్ ఫౌండేషన్ ద్వారా..అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు.ప్రస్తుతం రామగుండం పారిశ్రామిక ప్రాంతం ప్రస్తుత పాలకుల అనాలోచిత నిర్ణయాలతో కాలుష్య కోరల్లో చిక్కుకుందనిఈ సందర్భంగా..ప్లాస్టిక్ సామాన్లు అమ్మే ఎండి బషీర్ తల్లి జాన్ బి బేగం క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వ్యాల్ల హరీష్ రెడ్డి అందించారు.ఈ కార్యక్రమంలో.. బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జాహిద్ పాషా,మాజీ కార్పొరేటర్ ఐత శివకుమార్,రవి నాయక్,మాజీ కౌన్సిలర్ కృష్ణస్వామి, కో ఆప్షన్ మెంబర్ తస్లిమా భాను,మాజీ ఉప సర్పంచ్ నర్సింగ్, మహిళ ఉద్యమకారిణి పరుశ స్వాతి, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మెరుగు చంద్రమౌళి, మేకల రామస్వామి, మడిశెట్టి రవీందర్, అల్లి గణేష్,బోట్ల పోషం,శ్రీ హరి,నడిపల్లి సాయి, ఎండీ.అత్తరుదిన్. రహమాన్,గొర్రె నర్సింగ్,యువరాజ్ నేత,ఉదయ్,శ్రీనివాస్ రావు,మోబిన్,కొండ సురేష్,పోయిల రవి, అనిల్,కదర్ల శ్రీధర్, బండి రాజు,షరీఫ్, అంజయ్య, చందపాషా, తదితరులు పాల్గొన్నారు.

# రహదారి ప్రమాదాలకు కారణాలు గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు



**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) డిసెంబర్ 20: భూపాలపల్లి జిల్లాలో వరుసగా జరుగుతున్న రహదారి ప్రమాదాల నివారణకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ. భూపాలపల్లి జిల్లా ఐడీఓసీ కార్యాలయంలో శనివారం పోలీస్, రవాణా, ఆర్టీసీ, వైద్య, విద్యా, సంక్షేమ శాఖలు, ఆర్ అండ్ బి, జాతీయ రహదారులు, మున్సిపల్, పంచాయతీ రాజ్ తదితర శాఖల అధికారులతో నిర్వహించిన రహదారి భద్రత జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న రహదారి ప్రమాదాలపై సమీక్ష నిర్వహించి, ప్రమాదాలకు కారణాలు గుర్తించి వాటి నివారణకు తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా బ్లాక్ స్పాట్లను గుర్తించి అవసరమైన ఇంజినీరింగ్ మార్పులు చేపట్టాలని, వేగ నియంత్రణ, హెల్మెట్ మరియు సీటు బెల్ట్ వినియోగాన్ని కఠినంగా అమలు చేయాలని అన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, మద్యం సేవించి వాహనం నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రహదారి భద్రతా కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని సూచించారు. పాఠశాలల, కళాశాలల విద్యార్థులకు రహదారి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై పోటీలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో గుర్తించిన 10 బ్లాక్ స్పాట్స్ ను పోలీస్, రవాణా, రహదారుల అధికారులు పరిశీలించి ఇంటర్ వెన్షన్స్ తయారు చేయాలని సూచించారు. రహదారులపై సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జనవరి 2026 చేపట్టనున్న రహదారి భద్రతా మాసోత్సవాలు నిర్వహణకు శాఖల వారిగా కార్యాచరణ తయారు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఎఎస్పీ నరేష్ కుమార్, ఆర్టిఓ సంధాని, ఆర్టీసీ డిఎం ఇందు, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, డీఈఓ రాజేందర్, జాతీయ రహదారుల డీఈ కిరణ్, ఐఆర్డీ డిఆర్ఎం లక్ష్మణ్, అన్ని శాఖల సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లైవ్ డిబేట్‌లో ప్యానెలిస్ట్‌తో కుస్తీకి దిగిన బాబా రామ్‌దేవ్..

యోగా గురువు బాబా రామ్‌దేవ్ ఒక జాతీయ టీవీ ఛానల్ లైవ్ డిబేట్‌లో ఒక ప్యానెలిస్ట్‌తో కుస్తీకి దిగారు. ప్రస్తుతం ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, నెటిజన్లు ఆయనపై ట్రోల్స్ చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. అమర్ ఉజాలా టీవీ ఛానల్ నిర్వహించిన ఒక చర్చా కార్యక్రమంలో ఈ ఘటన చోటుచేసుకుంది. చర్చ మధ్యలో తన బలాన్ని ప్రదర్శించేందుకు రామ్‌దేవ్ బాబా.. తన ఎదురుగా ఉన్న ప్యానెలిస్ట్‌పై ఓ కుస్తీ ఎత్తుగడ ప్రయోగించబోయారు. అయితే, ఆ ప్యానెలిస్ట్ అంతే వేగంగా స్పందించి, రామ్‌దేవ్‌ను నిలువరించేందుకు యత్నించారు. దాంతో ప్యానెలిస్ట్ ను కిందపడేయడంలో రామ్‌దేవ్ బాబా విఫలమయ్యారు.

# ఎంజీఎన్ఆర్ఈజీఎస్‌ను నీరుగార్చే బీబీజీ రామ్‌జీ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలి సీపీఎం

మహబూబాబాద్, 20,డిసెంబర్, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బీబీజీ రామ్‌జీ బిల్లును తక్షణం ఉపసంహరించుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం మహబూబాబాద్‌లో గాంధీ విగ్రహం ముందు సీపీఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.పూర్తి వార్త (నవతెలంగాణ %-% మహబూబాబాద్)కమ్యూనిస్టుల పోరాటాల ఫలితంగా 2005లో యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నీరుగార్చే ప్రయత్నం చేస్తోందని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ విమర్శించారు.శనివారం మహబూబాబాద్ పట్టణంలో గాంధీ విగ్రహం ముందు సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు ఎంజీఎన్ఆర్ఈజీఎస్ చట్టం ద్వారా కేంద్ర ప్రభుత్వం 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం నిధులు సమకూర్చి గ్రామీణ ప్రజలకు వంద రోజులు ఉపాధి కల్పించేందుకు రూపొందించబడిందన్నారు. కానీ బీజేపీ ప్రభుత్వం కుట్రపూరితంగా ఈ చట్టాన్ని పథకంగా మార్చి, బీబీజీ రామ్‌జీ బిల్లు పేరుతో కేంద్ర బాధ్యతను తగ్గించి రాష్ట్రాలపై 40 శాతం భారం మోపుతోందని ఆరోపించారు రాష్ట్రాలకు సరైన నిధులు ఇవ్వకుండా జీఎస్టీ ద్వారా లక్షల కోట్ల రూపాయలు వసూలు చేసి, రాష్ట్రాల వాటాను నిరాకరిస్తోందని విమర్శించారు. ఉపాధి హామీ చట్టం




కోట్ల మంది పేదలకు జీవనాధారమని, మహాత్మా గాంధీ పేరును తొలగించడం ఆయనకు అవమానమని అన్నారుకొత్త బిల్లులో నిధులు ఉంటేనే పని కల్పిస్తామనడం ద్వారా పేదల హక్కులను కాలరాస్తున్నారని, భూస్వాములు, పెత్తందారులకు అనుకూలంగా చట్టాన్ని మార్చుతున్నారని విమర్శించారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం 200 రోజులు పని, రోజుకు రూ.600 కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ బిల్లుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమాలు జరుగుతున్నాయని, బిల్లు ఉపసంహరించుకునే వరకు ప్రజలంతా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా, పట్టణ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పేరు మార్పు ప్రయత్నాలను ఖండిస్తూ గాంధీ విగ్రహం ముందు సిపిఐ




**-బికేఎంయు నిరస**

మహబూబాబాద్, 20,డిసెంబర్, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరును మార్చి చట్టాన్ని నిర్వీర్యం చేసే కేంద్ర బిజెపి ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ), తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు) ఆధ్వర్యంలో స్థానిక మహాత్మా గాంధీ విగ్రహం ముందు గాంధీ మాస్కులు ధరించి, గాంధీ చిత్రపటాలతో నిరసన ఆందోళన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బి.



అజయ్ సారధి రెడ్డి, బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల వెంకన్న హాజరై మాట్లాడారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరును మార్చడం చరిత్రలో చీకటి రోజుగా పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్రం తెచ్చిన జాతిపిత మహాత్మా గాంధీ పేరును మార్చడం దేశ ప్రజల స్వేచ్ఛను హరించడమేనని విమర్శించారు బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత స్వాతంత్రోద్యమాన్ని, రాజ్యాంగాన్ని కించపరిచే విధంగా వ్యవహరిస్తోందని, నెహ్రూ, గాంధీ వంటి మహానుభావులపై దాడి చేసే రాజకీయాలు సాగిస్తున్నదని ఆరోపించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును యథావిధిగా కొనసాగించాలని, చట్టాన్ని నిర్వీర్యం చేయకుండా ఏడాదికి 200 రోజుల పని కల్పించాలని డిమాండ్ చేశారు డిమాండ్లు నెరవేర్చకపోతే దేశవ్యాప్తంగా ఉపాధి కార్మికులతో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, రేశపల్లి నవీన్, తండా సందీప్, కొమ్ము నారాయణ, వెలుగు శ్రావణ్, కేదాసు రమేష్, జలగం ప్రవీణ్, ఆబోతు అశోక్, వంకాయలపాటి చిరంజీవి, మంద శంకర్, తండా శ్రీనాథ్, బల్లెం శ్రీకాంత్, మెతుకు కుమార్, రాజు, కూరాకుల పాల్, బోళ్ళ భద్రయ్య, నక్క నాగార్జున, మేక వెంకటేష్, కొండమీది రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల్లో గాయపడిన ఉపాధ్యాయునికి నష్ట పరిహారం ప్రకటించాలి

**- ఉపాధ్యాయ సంఘాల డిమాండ్...**

జడ్చర్ల డిసెంబర్ 20, (నిజం చెపుతాం)మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో మాచన్పల్లి మహబూబ్ నగర్ జిల్లా రూరల్ మండలంలో ఎన్నికల విధులు నిర్వహణ రోజు ఉదయం వాటర్ ట్యాంక్ దగ్గర ఉపాధ్యాయుడు శివకుమార్ జారిపడిపోయి ప్రమాదానికి గురయ్యారు. హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఉపాధ్యాయుని కుడి భుజమునకు శస్త్ర చికిత్స జరిగింది. ఇంతవరకు ప్రభుత్వపరంగా ఎలాంటి ఆర్థిక సహాయం అందలేదు. మహబూబ్ నగర్ జిల్లా స్టేట్ టీచర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి తాహెర్ మరియు గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోవింద నాయక్ ఆధ్వర్యంలో వివిధ సంఘాల ఉపాధ్యాయులు పరామర్శించినారు. ఎన్నికల్లో విధుల్లో గాయపడిన సిబ్బందికి ఎవరికైనా నష్టపరిహారం ప్రభుత్వపరంగా తప్పక చెల్లించాలని ఇది ప్రభుత్వ బాధ్యత అని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుడు గాయపడి దాదాపు పది రోజులు అయినప్పటికీ ఈ రోజు వరకు కూడా జిల్లా ఎన్నికల అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదని నష్టపరిహారము చెల్లించే విధంగా ఆలోచించాలని కోరారు. ప్రభుత్వపరంగా రావాల్సిన కాంపెన్సేషన్ వెంటనే మంజూరు చేయాలని కోరారు. మాచనపల్లి



గ్రామంలో సరియైన ఏర్పాట్లు శుభ్రత పాటించకనే ఇలా జరిగిందని ఎన్నికల అధికారులు బాధ్యత వహించి న్యాయం చేయాలని గిరిజన ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు గోవింద నాయక్ రాష్ట్రోపాధ్యాయ సంఘం మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు తాహెర్ కోరారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎం మల్లయ్య , యుగంధర్ మరియు వివిధ సంఘాల ఉపాధ్యాయులు, మధు, నరసింహులు, కృష్ణనాయక్, వెంకటయ్య ,శివరాజ్, వెంకట్ రాములుగౌడ్ అనురాధ మాధవి బాలికల జూనియర్ కళాశాల అధ్యాపకులు కోదండ రామయ్య ఈనాడు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ విజయం సాధించిన ఉప్పల విజయలక్ష్మి - లింగస్వామి,లకు ఘన సన్మానం చేసిన

**- 11వ వార్డు నెంబర్ చింతల శైలజ,సత్యనారాయణ దంపతులు**

సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 20,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా,సంస్థాన్ నారాయణపురం మండలం ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల పోరులో సిపిఐ పార్టీ, బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సర్పంచ్ గా భారీ విజయం సాధించిన ఉప్పల విజయలక్ష్మి %-% లింగస్వామి దంపతుల కి, సిపిఐ పార్టీ,బలపరిచిన కాంగ్రెస్ పార్టీ 11 వ,వార్డు నెంబర్ గా విజయం సాధించిన చింతల శైలజ %-%



సత్యనారాయణ,దంపతులు కలిసి సర్పంచ్ గారికి షాలువ కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,తదితరులు,పాల్గొన్నారు.

# 11వ వార్డ్ మెంబర్‌గా గెలిపించినందుకు కృతజ్ఞతలు

**- చింతల శైలజ - సత్యనారాయణ దంపతులు**



సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్20, (నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా,సంస్థాన్ నారాయణపురం మండలం స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఐ,పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ 11 వ,పదకొండవ వార్డ్ నెంబర్ అభ్యర్థిగా విజయాన్ని సాధించారు చింతల శైలజ %-% సత్యనారాయణ దంపతులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డ్ మెంబర్ గా గెలిపించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.తమపై నమ్మకంతో విజయాన్ని అందించినందున తమ యొక్క బాధ్యతలను విజయవంతంగా నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు, తదితరులు,పాల్గొన్నారు.

# విద్యార్థులే దేశానికి పట్టుకొమ్మలు





**- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ**

సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్20,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం: విద్యార్థులే దేశానికి పట్టుకొమ్మలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి. జయశ్రీ తెలిపారు.క్రమశిక్షణ,సమయస్ఫూర్తితో మెలిగి ఏకాగ్రతతో విద్యాభ్యాసం చేసి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు ఆమె ఉద్బోధించారు.రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ తుపాకుల రవి,డీఈవో సత్యనారాయణలతో కలిసి 9 జెడ్పి పాఠశాలలకు చెందిన 321 మంది పదో తరగతి విద్యార్థులకు రూ.1.80 లక్షల విలువైన స్నాక్స్, నీళ్ల సీసాలు,పరీక్ష ప్యాడ్లు,పెన్నులు ఆమె చేతుల మీదుగా సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేలు గ్రామంలో శనివారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభ్యాసం చేస్తున్న 10వ తరగతి విద్యార్థులకు పోషకాహారం అందించేందుకు రిలయబుల్ ట్రస్ట్ ముందుకొచ్చినందుకు అభినందనలు తెలిపారు.పోషకాహారంతోనే ఆరోగ్యం లభిస్తుందని అన్నారు.ఆరోగ్యమే మహాభాగ్యమని,విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే ఉత్తమ ఫలితాలు సాధించగలుగుతారని అన్నారు.డి ఈ ఓ సత్యనారాయణ మాట్లాడుతూ,చదువు సంస్కారం నేర్పుతోందని తెలిపారు.పన్నెండేళ్ల కాలం లక్ష్యసాధన కోసం పట్టుదలతో విద్యాభ్యాసం చేస్తే జీవితమంతా సంతోషంగా ఉండవచ్చునని తెలిపారు.ఇప్పుడు చదువు నిర్లక్ష్యం చేస్తే జీవితమంతా చెప్పారు.ప్రభుత్వ పాఠశాలల్లో అపార అనుభవం ఉన్న ఉపాధ్యాయులు ఉన్నారని,వారి విజ్ఞానాన్ని వినియోగించుకుని ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత స్థానానికి ఎదగాలని ఉద్బోధించారు.ఎంపీడీవో ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ,గ్రామీణ విద్యార్థుల సమస్యలను తాను ప్రత్యక్షంగా చూస్తున్నానని,వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని చెప్పారు.రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ తుపాకుల రవి మాట్లాడుతూ,తాను ప్రభుత్వ నవోదయ విద్యా లయంలో చదువుకున్నానని తెలిపారు.తల్లిదండ్రులకు గర్వకారకులుగా పిల్లలు ఎదగాలని సూచించారు.నీలాగా నీ పొరుగు వాడిని ప్రేమించు.నీకున్న దాంట్లో పదిమందికి సహాయపడు అని చర్చి ఫాదర్ చెప్పిన బోధనను నా గుండెలో పదిలపరుచుకుని,నా మిత్రులతో కలిసి రిలయబుల్ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు,వృద్ధులకు,అనాధలకు,నిర్భాగ్యులకు సహకారం అందిస్తున్నామ ని తెలిపారు.కార్యక్రమానికి మండల విద్యాధికారి గోలి శ్రీనివాసులు అధ్యక్షత వహించారు.జెడ్పి ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రమాదేవి,దీపా జోషి,హనుమంతు,ఉదయ,అశోక్, రఘుమారెడ్డి,సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.నూరు శాతం హాజరు ఉన్న విద్యార్థులకు డీఈవో బహుమతులు అందజేశారు.

# ఎరువుల పంపిణీలో కొత్త యుగం

**- ఫర్టిలైజర్ యాప్‌పై అధికారుల అవగాహన సమావేశం.**

ఆలేరు డిసెంబర్ 20 (నిజం చెపుతాం)ఆలేరు మండలంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు,గ్రామ పరిపాలన అధికారులు,ఏఈఓలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ రూపొందించిన ప్రత్యేక ఫర్టిలైజర్ యాప్ పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఎరువుల పంపిణీలో పారదర్శకత పెంచడం,గత సీజన్‌లో యూరియా పంపిణీలో ఎదురైన ఇబ్బందులను నివారించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమానికి ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్,తహసిల్దార్ ఆంజనేయులు,ఆలేరు ఎస్‌హెచ్ఓ లు హాజరయ్యారు కాగా,మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ డిసెంబర్ 22వ తేదీ నుంచి ఫర్టిలైజర్ యాప్ అందుబాటులోకి రానుందని,అదే తేదీ నుంచి యూరియా అమ్మకాలు పూర్తిగా యాప్ ద్వారానే జరుగుతాయని తెలిపారు.రైతులు ఈ యాప్‌ను ఎలా వినియోగించుకోవాలో క్షుణ్ణంగా వివరించారు.అలాగే తహసిల్దార్ ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామ పరిపాలన అధికారులు మరియు రెవెన్యూ సిబ్బంది గ్రామాల్లో ప్రతి రైతుకు యాప్ ద్వారా యూరియా కొనుగోలు విధానాన్ని స్పష్టంగా తెలియజేయాలని సూచించారు.మరియు ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్



మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు గ్రామ గ్రామాల్లో రైతులకు యాప్ వినియోగంపై పూర్తి అవగాహన కల్పించాలని,యాప్‌లో ఏవైనా సమస్యలు ఎదురైతే వ్యవసాయ విస్తరణ అధికారులు లేదా మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని తెలిపారు.అలాగే మండలంలోని 10 ఎరువుల దుకాణాలకు వాలంటరీలుగా వ్యవసాయ విస్తరణ అధికారులు,గ్రామ పరిపాలన అధికారులు,పంచాయతీ కార్యదర్శులను నియమించారు.ఈ వాలంటీర్లు దుకాణాలకు వచ్చే రైతులకు యాప్‌ను సద్వినియోగం చేసుకునే విధానాన్ని తెలియజేసి,యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు,పంచాయతీ కార్యదర్శులు,గ్రామ పరిపాలన అధికారులు పాల్గొన్నారు.

# జన్మదినాన్ని సేవతో మిళితం చేసిన బొట్ల సంపత్ - విద్యార్థికి రూ.25 వేల సహాయం



ఆలేరు డిసెంబర్ 20 (నిజం చెపుతాం) ఆలేరు పట్టణానికి చెందిన సంఘమిత్ర సేవా సంస్థ చైర్మన్ బొట్ల సంపత్ జన్మదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.జన్మదినోత్సవాన్ని సామాజిక సేవతో మిళితం చేస్తూ,ఉన్నత విద్య అభ్యసిస్తున్న బండ అశ్వినికి రూ.25,000/-



ల ఆర్థిక సహాయం అందజేయడం విశేషం.ఈ సందర్భంగా బొట్ల సంపత్ మాట్లాడుతూ సంఘమిత్ర సేవా సంస్థ ప్రధానంగా విద్య,ఉపాధి,వైద్యం రంగాలలో సేవలందించడమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.సమాజంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి తమ వంతు సహకారం అందించడమే సంస్థ ధ్యేయమని పేర్కొన్నారు.అనంతరం సంఘమిత్ర జిల్లా కోఆర్డినేటర్ కంతుల శంకర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తునికి దశరథ,ఎగ్గిడి సంపత్,బందెల సుభాష్,వడ్డెమన్ నరేందర్,భాను ప్రకాష్,పల్లె మహేష్,సంగి నాగరాజు తదితరులు పాల్గొని బొట్ల సంపత్‌కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకలు సేవా భావానికి ప్రతీకగా నిలిచాయని స్థానికులు ప్రశంసించారు.

## మార్నింగ్ వాక్ లో పాల్గొన్న సర్పంచ్ తండ మంజుల నర్సింహా గౌడ్

**- గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తా**




ఆత్మకూర్(ఎం) డిసెంబర్ 20(నిజం చెపుతాం) పల్లెర్ల గ్రామంలో మార్నింగ్ వాక్ లో ప్రజలను సర్పంచ్ తండ మంజుల నర్సింహా గౌడ్ కలిశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్రామానికి సేవ చేసే అదృష్టం కల్పించినందుకు గ్రామ ప్రజలకు నా శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నాను నిరంతరం ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో నేను గడపగడప తిరుగుతూ ఇల్లు లేని ప్రతి పేద వారికి ఇల్లు ఇప్పిస్తాను గ్రామంలో సిసి రోడ్ల సమస్య డ్రైనేజ్ సమస్య వీధిలైట్లు దేవాలయాలు రేషన్ కార్డులు లేనివారికి రేషన్ కార్డులు ఇప్పిస్తాను పింఛన్లు లేనివారికి పింఛన్లు ఇప్పిస్తాను గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను నా సమస్యగా అనుకోని ముందుండి పని చేస్తా అన్నారు.

## గ్రూప్%-%2 ద్వారా ఎంపికైన కమిషనర్‌కు పరిపాలనా శిక్షణ




ఆలేరు డిసెంబర్ 20 (నిజం చెపుతాం) సిడిఎంఎ ఆదేశాల మేరకు గ్రూప్%-%2 ద్వారా మున్సిపల్ కమిషనర్ గ్రేడ్%-%3గా ఎంపికైన జి.సాయి కృష్ణారెడ్డి ని ట్రైనింగ్ నిమిత్తం ఆలేరు మున్సిపాలిటీకి కేటాయించడం జరిగింది.ఈ ట్రైనింగ్‌లో భాగంగా మున్సిపాలిటీలోని అన్ని విభాగాల పనితీరు గురించి మేనేజర్,టౌన్ ప్లానింగ్ అధికారి,మున్సిపల్ ఏఈ తో కలిసి మున్సిపల్ పరిపాలనపై అవగాహన కల్పించారు.తదుపరి మున్సిపాలిటీలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు,బహదూర్‌పేటలోని పెద్ద చెరువు సుందరీకరణ పనులు,అమృత్ 2.0 వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ పనుల పురోగతి,నాణ్యతపై వివరాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ బి.శ్రీనివాస్,వార్డ్ ఆఫీసర్ ఆర్.పవన్,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంస్థాన్ నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామిని



**- సన్మానించిన మాజీ సర్పంచులు దేశిడి ప్రభావతి నరేందర్ రెడ్డి**

సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్20,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా,సంస్థాన్ నారాయణపురం,ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలోనే 3,029 అత్యధిక మెజారిటీలో ఒకటిగా నిలిచి ఘన విజయం సాధించి మరియు గ్రామంలో గల 14 వార్డులకు గాను,13 వార్డులు కైవసం చేసుకున్న సందర్భంగా ఉప్పల విజయలక్ష్మి %-% లింగస్వామి,నీ సన్మానించిన మాజీ సర్పంచులు దేశిడి ప్రభావతి నరేందర్ రెడ్డి.అనంతరం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి, లింగస్వామి మాట్లాడుతూ మీ ఆశీస్సులతో మీ ఆలోచనలతో ముందుకు సాగుతూ గ్రామ అభివృద్ధికి తోడ్పడతానని అని అన్నారు.ఈ కార్యక్రమంలో నారాయణపురం ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి,మాజీ సర్పంచ్ కోన్రెడ్డి నరసింహ,మాజీ ఎంపిటిసి రుద్ర రాములు,మురారి శెట్టి వెంకటేష్,పందుల వెంకటేష్,రాపర్తి శేఖర్,తదితరులు,పాల్గొన్నారు.

## స్ఫూర్తి ఉమెన్స్ డిగ్రీ కళాశాలకు విచ్చేసిన నలగొండ డిసిసి ప్రెసిడెంట్ పున్న కైలాస్ నేత





**- పున్న కైలాస్ నేత కు స్వాగతం పలికి సన్మానించిన - కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్**

సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్20,(నిజం చెపుతాం):స్ఫూర్తి ఉమెన్స్ డిగ్రీ కళాశాలకు మర్యాదపూర్వకంగా విచ్చేసిన నల్లగొండ డిసిసి ప్రెసిడెంట్ పున్న కైలాస్ నేత. డిసిసి ప్రెసిడెంట్ అయినా తర్వాత మొదటిసారి కళాశాలకు రావడంతో స్వాగతం పలికిన కళాశాల సిబ్బంది,కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్,డిసిసి ప్రెసిడెంట్ పున్న కైలాస్ నేతను ఘనంగా సన్మానించి జ్ఞాపకను అందజేశారు.సందర్భంగా వారు స్థానిక సర్పంచ్ ఎన్నికల ఫలితాలు,విద్యాసంస్థలపై,పలు రాజకీయ విషయాలపై మాట్లాడుకున్నారు.ఈ సందర్భంగా రాపర్తి సురేష్ గౌడ్ మాట్లాడుతూ డిగ్రీ కళాశాలల ఫీజు రియంబర్స్మెంట్ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు.పున్న కైలాస్ నేత సానుకూలంగా స్పందించి,ఫీజు రియంబర్స్మెంట్ విషయాన్ని సీఎంతో మరోసారి చర్చిస్తానని తెలిపారు.

## ఆకట్టుకున్న ద్రాక్షారామ హైస్కూల్ విద్యార్థుల మార్గదర్శిని ప్రదర్శన




ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... డిసెంబర్.. 20..నిజం చెపుతాం న్యూస్...రామచంద్రపురం మండలం ద్రాక్షారామ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన మార్గదర్శిని స్కిట్ అందరినీ ఆకట్టుకుంది. టెన్త్ తర్వాత ఏమి చదవాలో అని మథనపడే విద్యార్థులకు మార్గదర్శిగా నిలుస్తున్న ఈ స్కిట్ అందరి అభినందనలు పొందింది. టెన్త్ తర్వాత గల వివిధ కోర్సులు, ఉద్యోగ అవకాశాలను విద్యార్థులు చక్కగా ఈ ప్రదర్శనలో వివరించారు.జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, డిఈఓ పి.నాగేశ్వరరావు ఆదేశాల మేరకు మార్గదర్శిని కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయుడు పేరిచర్ల శేఖర్ తెలిపారు స్టాఫ్ సెక్రటరీ, ఆంగ్ల ఉపాధ్యాయుడు అరవ విస్సు రూపొందించిన ఈ స్కిట్ లో జీవన్, శ్రీనివాస్ అభినయించి అందరి మన్ననలు పొందారు. ఈ సందర్భంగా స్కిట్ రూపొందించిన విస్సు మాస్టారిని, అభినయించిన విద్యార్థులు శ్రీనివాస్,జీవన్ లను హెచ్.ఎం, స్టాఫ్ ప్రత్యేకంగా అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీ బలపర్చి గెలిచిన సర్పంచ్ లకు హార్దిక శుభాకాంక్షలు

**- పల్లెర్ల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సంఘపాక నర్సింహా**



ఆత్మకూర్(ఎం) డిసెంబర్ 20(నిజం చెపుతాం) ఆత్మకూరు ఎం మండల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు పోటీ చేసి గెలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపిన పల్లెర్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు సంఘపాక నర్సింహా అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాపాలలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐల్లయ్య సహకారంతో గ్రామాలను అభివృద్ధి ప్రగతి బాటలో ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు.

## స్వచ్ఛతే దేశాభివృద్ధికి తొలి అడుగు -మంత్రి సుభాష్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం) చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో...డిసెంబర్ 20.. నిజం చెపుతాం న్యూస్...స్వచ్ఛతే దేశాభివృద్ధికి తొలి అడుగు అని,స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యతగా, స్వచ్ఛ ఆంధ్రా లక్ష్యం మన రాష్ట్రాన్ని పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన, అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దడమేనని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శనివారం రామచంద్రపురం పట్టణంలో బ్రాడీపేటలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో మంత్రి సుభాష్ పాల్గొని మాట్లాడుతూ మన ఊర్లు, పట్టణాలు, నగరాలు శుభ్రంగా ఉంటేనే ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, వేరు వేరు డబ్బాలలో వేసే అలవాటు పెంచుకోవాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పర్యావరణాన్ని కాపాడాలన్నారు.ప్రభుత్వం తరపున పారిశుధ్య కార్మికులకు అవసరమైన సదుపాయాలు, ఆధునిక పరికరాలు అందిస్తున్నామని కానీ ప్రభుత్వ ప్రయత్నాలతో పాటు ప్రజల సహకారం లేకపోతే స్వచ్ఛత సాధ్యం కాదన్నారు. పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ స్వచ్ఛతపై అవగాహన కలిగి ఉండాలి. శుభ్రమైన ఆరోగ్యవంతమైన ఏపీ మన లక్ష్యం కావాలన్నారు.మన ఇంటి ముందు నుంచి మొదలుపెట్టి, మన వీధి, మన గ్రామం, మన రాష్ట్రం స్వచ్ఛ ఆంధ్రా కోసం మనమందరం కలిసి అడుగులు వేద్దాం అన్నారు.ఈ రోజు స్వచ్ఛతే రేపటి ఆరోగ్యంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం,మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ రాజు, టిడిపి పట్టణ అధ్యక్షులు ఉండవెల్లి శివ, ఉపాధ్యక్షులు చందమామ వాసు, స్వచ్ఛ్ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, గరికపాటి సూర్యనారాయణ, కొమన వీర్రాజు, కడియాల రాఘవన్, నందూరి ఫణి కుమార్, ఏఎంసీ డైరెక్టర్లు నారపురెడ్డి బలరాం వినోద్,, శ్రీహరి, కె.హరిబాబు, కంచుమర్తి బాబురావు, గడి గోవిందు,బళ్ళ లక్ష్మి, రాజ్యలక్ష్మి కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్ జి. వి. రావు మోడరన్ డిగ్రీ కాలేజీలో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ పై వర్క్ షాప్




ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... నిజం చెపుతాం న్యూస్ రామచంద్రపురం పట్టణం లయన్ జి. వి. రావు మోడరన్ డిగ్రీ కాలేజీలో ఐబిఎం స్కిల్ బోర్డు, మేజిక్ బస్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో వారం రోజుల పాటు ట్రైనర్ టి. శివశేష డిగ్రీ విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్స్ పై వర్క్ షాప్ నిర్వహించారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలనే లక్ష్యంతో ఈ వర్క్ షాప్ నిర్వహించినట్లు కళాశాల ట్రైనింగ్, ప్లేస్మెంట్ ఆఫీసర్ జి. మాణిక్యం తెలిపారు. ఆధునిక ప్రపంచంలో యువత వివిధ నైపుణ్యాలను అలవర్చుకోవాల్సిన ఆవశ్యకత ఉందని డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. కేవలం పాఠ్యాంశాల బోధనకే పరిమితం విద్యార్థుల్లో సాఫ్ట్ స్కిల్స్ పెంపొందించాలని లక్ష్యంతో ఈ తరహా సెమినార్లు వర్క్ షాప్ లు నిర్వహిస్తున్నట్లు మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ డాక్టర్ జి.వి.రావు పేర్కొన్నారు. ఇటువంటి వర్క్ షాప్ ల వల్ల విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని రావు అభిప్రాయపడ్డారు.ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ వర్క్ షాప్ తమకి ఎంతగానో ఉపకరించిందని ఈ సందర్భంగా విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేసారు.

## పర్యావరణ పరిరక్షణను ఆర్థికాభివృద్ధికి అనుసంధానించాలి




**- స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం%-% జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్, ఎమ్మెల్యే వనమాడి కొండబాబు**




కాకినాడ, డిసెంబర్ 20 (నిజం ప్రతినిధి):పర్యావరణాన్ని కాపాడడమే కాకుండా, దానిలో దాగి ఉన్న అవకాశాలను వినియోగించుకొని ఆర్థికాభివృద్ధికి అనుసంధానించాల్సిన అవసరం ఉందని జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు.స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర (%ూూూ%) కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే అవగాహన కార్యక్రమంలో భాగంగా, డిసెంబర్ నెల థీమ్ "పర్యావరణ పరిరక్షణలో అవకాశాలు" అంశంపై శనివారం కాకినాడ స్మార్ట్ సిటీ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పాల్గొనగా, విశిష్ట అతిథులుగా జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ మనిషా పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్మార్ట్ సిటీ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సేంద్రియ ఎరువుల స్టాళ్లు, ఇకో టీ స్టాల్ ను అతిథులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ పర్యావరణంలో దాగి ఉన్న అవకాశాలపై దృష్టి సారించాలని అన్నారు. ఇంటి వద్ద ఉత్పత్తి అయ్యే చెత్తను వనరులుగా మార్చి సంపద సృష్టించే మార్గాలను అన్వేషించాలని యువతకు పిలుపునిచ్చారు. సోమవారం నుండి కాకినాడ నగరంలో జరిగే పారిశుధ్య నిర్వహణ పనులను తాను పరిశీలించడంతోపాటు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, ఎస్.ఈ.పి వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డా. పృథ్వి చరణ్, టిపిఆర్ఓ శైలజ, మున్సిపల్ కార్పొరేషన్ సెక్రటరీ జి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 26 నుంచి పరిహారం.. ఇండిగో కీలక ప్రకటన

ఇటీవల విమానాలను భారీగా రద్దు చేసి ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన ఇండిగో ఎయిర్‌లైన్స్, వారికి పరిహారం చెల్లించేందుకు ముందుకొచ్చింది. ఈ నెల 3, 4, 5 తేదీల్లో విమానాశ్రయాల్లో గంటల తరబడి చిక్కుకుపోయిన ప్రయాణికులకు ఈ నెల 26 నుంచి రూ.10,000 విలువైన ట్రావెల్ వోచర్లను జారీ చేయనుంది.ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెల్లించాల్సిన రూ.5,000 నుంచి రూ.10,000 పరిహారానికి ఇది అదనం. విమానయాన శాఖ కార్యదర్శి సమీర్ సిన్హా అధ్యక్షతన జరిగిన ఉన్నత స్థాయి సమీక్షలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అర్హులైన ప్రయాణికులందరికీ తక్షణమే చెల్లింపులు జరిగేలా చూడాలని ఇండిగోను ప్రభుత్వం ఆదేశించిందినేరుగా ఇండిగో వెబ్‌సైట్‌లో టికెట్లు బుక్ చేసుకున్న వారికి వారం రోజుల్లోగా చెల్లింపులు ప్రారంభించాలని సమావేశంలో నిర్ణయించారు. ట్రావెల్ ఏజెంట్లు, ఆన్‌లైన్ పోర్టళ్ల నుంచి ప్రయాణికుల వివరాలు సేకరించి, వారికి కూడా నేరుగా పరిహారం అందించాలని ఇండిగోకు సూచించారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర






కాకినాడ, డిసెంబర్ 20 (నిజం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతినెల మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శనివారం కాకినాడ కలెక్టరేట్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకటరావు, కెఆర్ఆర్సీ ఎస్డీసీ జి.రత్నమణి, కలెక్టరేట్ సిబ్బందితో కలిసి కలెక్టరేట్ కార్యాలయంలోని పరిసరాలను శుభ్రం చేశారు. కలెక్టరేట్ ఆవరణంలో వివిధ ప్రదేశాల్లో ఉన్న వ్యర్థాలను, చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా అధికారులు అందరు మానవహారం చేపట్టారు. అనంతరం డీఆర్వో .. అందరిచేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి నెల మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జిల్లా అంతటా సక్రమంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. పర్యావరణంలో అవకాశాలు - స్వయం ఉపాధి వ్యవస్థాపకత, పర్యావరణ రంగంలో అవకాశాలు అనే ప్రత్యేక అంశంతో ఈనెల స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లావాసులు పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ స్వయం ఉపాధి అంశాలపై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ, వికాస, డ్వామా సిబ్బంది, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధిపతులు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు పుట్టుక ప్రపంచానికి పర్వదినం..







**- శాంతి, దయా గుణాలకు నిదర్శనంగా నిలిచిన ఏసుక్రీస్తు జీవిత విధానాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి..**

**- జిల్లాలో మత సామరస్యానికి, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి అసాంఘిక శక్తులనైన కఠినంగా అణిచివేయడం జరుగుతుంది..**

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్.**

కాకినాడ, డిసెంబర్ 20 (నిజం ప్రతినిధి):ప్రపంచమంతా జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని, శాంతి, దయా గుణాలకు నిదర్శనంగా నిలిచిన ఏసుక్రీస్తు జీవిత విధానాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం మైనార్టీ సంక్షేమ శాఖ, ఏపీ స్టేట్ క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కాకినాడ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ సమావేశ మందిరంలో క్రిస్మస్ ఐటి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, శాసన మండల సభ్యులు కర్రి పద్మశ్రీ, కాకినాడ పట్టణ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేసి, క్యాండిల్స్ వెలిగించి, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. క్రీస్తు పుట్టుక ప్రపంచానికి పర్వదినం అని ప్రపంచం వ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ పండుగ అన్నారు. ఏసుక్రీస్తు చూపిన ప్రేమ, శాంతి, దయ గుణాలు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయని ఆయన తెలిపారు. జిల్లాలో మతసామరస్యానికి, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి అసాంఘిక శక్తులైన కఠినంగా అనిచివేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఈ స్పష్టం చేశారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం, గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, గౌరవ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శాంతి భద్రతలో కాపాడడంలో జిల్లా అధికార యంత్రంగానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని ఆయన తెలిపారు. భారత రాజ్యాంగం ప్రకారం జిల్లాలో శాంతిభద్రతలను, మతసామరస్యాన్ని కాపాడడంలో అందరి సహకారంతో అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఏసుక్రీస్తు జీవన విధానం ప్రజల మనగడ, జీవన శైలిని మార్చాయని, ఆయన చేసిన ప్రాణత్యాగానికి ప్రపంచ దేశాలన్నీ ఆయనను అనుకరిస్తున్నాయని ఆయన జీవన విధానం అందరికీ స్ఫూర్తిగా నిరుస్తుందన్నారు. ఈ క్రిస్మస్ పండుగ జిల్లా ప్రజల జీవితాలు వారి కుటుంబాల్లో ఆనందం, సంతోషాన్ని, వెలుగుల్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అందరికీ క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం క్రిస్మస్ ఐటి సందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మత్స్య శాఖ విశ్రాంత జేడీ జయరావు బృందం.. జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు బైబిల్ గ్రంథాలను అందజేశారు. తొలుత నవ భారతి స్కూల్ విద్యార్థులు దర్శించిన క్రిస్మస్ గీతాలు అలరించాయి.కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి సునీల్ కుమార్, క్రైస్తవ మత పెద్దలు జార్జి శ్రీమంతుల, రెవ. జోసఫ్ బెన్నీ, జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ దొమ్మేటి సామ్యూల్ సాగర్ బిషప్ పి.ఇశాక్, పరిమి హైజాక్, వై.పాపారావు, కాకినాడ జిల్లా ఏడు నియోజకవర్గాల రీజియన్ ప్రెసిడెంట్ సీరంఐజాక్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ అప్పారావు, పీఎం 15 సూత్రాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహణ




బిక్కవోలు డిసెంబర్ 20: (నిజం చెపుతాం న్యూస్) తూర్పుగోదావరిజిల్లా బిక్కవోలు:బిక్కవోలు మండలంలో స్వచ్ఛతపై అవగాహన కల్పించే లక్ష్యంతో స్వచ్ఛ ఆంధ్ర%-%స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. బిక్కవోలు మండల పరిషత్ కార్యాలయం నుంచి మెయిన్ రోడ్ వరకు ర్యాలీగా సాగిన ఈ కార్యక్రమంలో అన్ని శాఖలకు చెందిన ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.మెయిన్ రోడ్డులో మానవహారం ఏర్పాటు చేసి స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేశారు. ప్రజలు పరిశుభ్రతను అలవాటు చేసుకోవడం ద్వారా ఆరోగ్యకర సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఈ సందర్భంగా పలువురు వక్తలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పల్లె వాసు, బిక్కవోలు ఎంపీడీవో, పరిపాలన అధికారి, డిప్యూటీ ఎంపీడీవోలు (పంచాయతీ, జి.ఎస్.డబ్ల్యూ.ఎస్), మండల ప్రజా పరిషత్ సిబ్బంది, స్టేషన్ హౌస్ ఆఫీసర్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.స్వచ్ఛమైన ఆంధ్రప్రదేశ్ సాధనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# ఫర్టిలైజర్ యాప్ ద్వారా ఎరువుల సరఫరా

**- రైతులు మొబైల్ యాప్ సద్వినియోగం చేసుకోవాలి- రెహానా డిండి మండల వ్యవసాయ అధికారి**



డిండి డిసెంబర్ 20 నిజంచెపుతాం:రైతులకు పారదర్శకంగా ఎరువులు అందించేందుకు వ్యవసాయ శాఖ రూపొందించిన యూరియా సప్లై యాప్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏవో రెహనా కోరారు రైతులు ఎరువుల దుకాణాలు మరియు పరపతి సంఘాల వద్ద బారులు తీరకుండా యాప్ ద్వారా ఇంటి నుంచే యూరియా కొనుగోలు చేసే పద్ధతిని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందనీ తెలిపారు.ఎరువుల అమ్మకంలో ప్రవేశపెట్టబోతున్న నూతన విధానంపై వ్యవసాయ శాఖ అధికారులకు, అధికృత ఎరువులు వ్యాపారులకు గత రెండు రోజులుగా శిక్షణ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈరోజు నుంచి ఈ విధానం అందుబాటులోకి వస్తుంది, ఎరువుల విక్రయాలు ఈ యాప్ ద్వారానే జరగనున్నాయి. మొబైల్ యాప్ ద్వారా బుక్ చేసుకున్న రైతులకు మాత్రమే యూరియా సరఫరా చేయవలసి ఉంటుందనీ. రైతు యొక్క సాగు విస్తీర ం, సాగు చేసే పంట ఆధారంగా ఎరువుల సరఫరా ఉంటుందనీ తెలిపారు.. - రైతులు యాప్ లో తమకు సౌకర్యంగా ఉన్న అధికృత డీలర్ లేదా సహకార సంఘాన్ని ఎంపిక చేసుకోవచ్చు. యూరియాని బుక్ చేసుకున్న తర్వాత బుకింగ్ ఐడి వస్తుంది. ఐడితోపాటు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్ తీసుకొని ఎంపిక చేసుకున్న డీలర్ లేదా సహకార సంఘం దగ్గరకు వెళ్లి యూరియా తీసుకోవచ్చు. - ఈ యాప్ ద్వారా యూరియా సరఫరా 4 విడుతలుగా విభజించబడింది. ఎకరం ఉన్న రైతుకు ఒకే విడతలో యూరియా అందుతుంది. 1-5 ఎకరాలు ఉన్నవారికి రెండు విడతల్లో అందుతుంది. 5-20 ఎకరాలకు మూడు విడతల్లో మరియు ౧20 ఎకరాలకు నాలుగు విడతల్లో ఎరువుల సరఫరా ఉంటుంది. చరవాణిలోని ప్లే స్టోర్ నుంచి 'ఫర్టిలైజర్ యాప్' ను డౌన్లోడ్ చేసుకోవాలి. యాప్ లో సంబంధిత రైతు పట్టాదారు పాసుపుస్తకం సంఖ్యను నమోదు చేయగానే ఆధార్ కు లింక్ చేసిన నంబర్ కు ఓటిపి వస్తుంది. దీనిని నమోదు చేయగానే రైతు భూవిస్తీర ం సాగు చేసిన పంటల వివరాల ఆధారంగా ఎన్ని బస్తాల యూరియా లభ్యమవుతుందో కనిపిస్తుంది. రైతు తమకు కావలసిన డీలర్ దగ్గర నుంచి ఎరువుల బస్తాలను బుక్ చేసుకోవచ్చు.యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకోవడంలో ఏవైనా సందేహాలు ఉంటే వ్యవసాయ శాఖను సంప్రదించవచ్చునీ మండల వ్యవసాయ అధికారి రెహానా తెలిపారు.

# గూడూరు మండల నూతన సర్పంచ్లకు, ఉప సర్పంచ్లకు ఘన సన్మానం..

**- నూతన సర్పంచ్లు గ్రామానికి మంచి సేవ చేసి ప్రజల మన్ననలు పొందాలని ఎమ్మెల్యే భూక్య మురళీ నాయక్**





గూడూరు ప్రతినిధి డిసెంబర్ 20 నిజం చెబుతాం గూడూరు మండల కేంద్రంలోని కన్యకాపరమేశ్వరి ఫంక్షన్ హాల్ లో గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నూతన సర్పంచ్ ల ,ఉపసర్పంచుల అభినందన సమ్మేళన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ప్రజలు ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తూ, గ్రామాల్లో సర్వతోముఖాభివృద్ధి సాధించాలన్నారు.రానున్న ఎం పీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా ఉండి నియోజకవర్గంలో అన్నిస్థానాల్లో విజయం సాధించాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు, పట్టణ నాయకులు, యూత్ నాయకులు, సర్పంచ్లు, ఉప సర్పంచ్లు వార్డ్ మెంబర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సర్పంచ్ పున్నం చందర్



గూడూరు ప్రతినిధి డిసెంబర్ 20 నిజం చెబుతాం గూడూరు మండలం మట్రిమిట్ట గ్రామం లో దనసరి ఎల్లమ్మ,గారు మరణించగా గ్రామ సర్పంచ్ బానోత్ పూన్నం చందర్ వారి కుటుంబాన్ని పరామర్శించి ఎలక్షన్ లో మాట ఇచ్చిన ప్రకారంగా చావు కార్యానికి టెంట్ కుర్చీలు మరియు టెంట్ హౌస్ సంబదించిన వస్తువులు ఇవ్వడం జరిగింది కార్యక్రమం లో గ్రామ పార్టీ అధ్యక్షుల తాటి సునీల్, ఉప సర్పంచ్ రవి,సయ్యద్ కరీం, వాంకుడోత్ జగన్,ఏర్రయ్య,హుస్సేన్,వార్డ్ మెంబర్లు, మమత,చింత రాకేష్ ,భారతి, గ్రామ కార్యకర్తలు వంకుడోత్ వెంకన్న, వెంకటనారాయణ,రాజు,జల్లి,సైదులు,వెంకన్న,ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# పంచవేద విద్యా మందిర్‌లో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్







జడ్చర్ల డిసెంబర్ 20, (నిజం చెపుతాం) శనివారం పాఠశాలలో చిన్నారులకు ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు.పాఠశాల ఆహార పండుగ (ఫుడ్ ఫెస్టివల్) అనేది విద్యార్థులు వివిధ ప్రాంతాల లేదా దేశాల వంటకాలను తయారు చేసి ప్రదర్శించే ఒక కార్యక్రమం, దీనిలో సంస్కృతులను పంచుకోవడం, ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లను ప్రోత్సహించడం, విద్యార్థులలో టీమ్ వర్క్, నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించడం వంటివి ముఖ్య ఉద్దేశాలుబీ ఇది సాధారణంగా విద్యార్థులు స్టాల్స్ ఏర్పాటు చేసి, సాంప్రదాయ లేదా ఆరోగ్యకరమైన వంటకాలను విక్రయించడం, వంట ప్రదర్శనలు ఇవ్వడం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం వంటివి ఉంటాయి.సాంప్రదాయ/ఆరోగ్యకరమైన ఆహారం:ఆరోగ్యకరమైన అల్పాహారాలు, చిరుతిళ్లు, మిల్లెట్లతో చేసిన వంటకాలు, లేదా వంట చేయని (నో ఫైర్ కుకింగ్) ఉంటాయి, జంక్ ఫుడ్కు దూరంగా ఉండమని ప్రోత్సహిస్తారు.చిన్నారులకు ఫుడ్ ఇండస్ట్రీ యొక్క ప్రాముఖ్యత,ఏవిదంగా అభివృద్ధి చెందుతుంది. ఆహార పదార్థాల తయారీ,శుభ్రత,వాటిలో వాడే పదార్థాల గురించి పిల్లలు తెలుసుకునేలా కార్యక్రమాన్ని నిర్వహించామని ప్రిన్సిపాల్ హరికుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రకరకాల వంటల గురించి పిల్లలకు తెలియజేశారు

# పట్టణంలో నార్కోటిక్ డాగ్‌తో ప్రత్యేక తనిఖీలు






**- మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి.**

మహబూబాబాద్, 20,డిసెంబర్, క్రైం రిపోర్టర్ (నిజం న్యూస్)శనివారం మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వ్యాప్తిని అరకట్టేందుకు నార్కోటిక్ డాగ్ సహాయంతో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. రైల్వే స్టేషన్,ఆర్ టి సి బస్టాండ్, (ఎఫ్ ఆర్ ఓ )సెంటర్, నెహ్రూ సెంటర్,ఎమ్ ఆర్ ఓ సెంటర్ తో సహా పట్టణంలోని దాబాలు, పాన్ షాపులు, టీ కొట్టులు, కిరాణా షాపులు మరియు అనుమానాస్పద ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు ఈ సందఠరేగా మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ డా. శబరిష్ ఆదేశాల మేరకు, టౌన్ డీఎస్పీ తిరుపతిరావు సూచనల ప్రకారం పట్టణంలో డ్రగ్స్, గంజాయి మరియు మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్లు పాన్ షాపుల్లో లేదా ఇతర ప్రదేశాల్లో విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు అక్రమంగా రవాణా చేసిన లేదా నిల్వ ఉంచిన చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు అలాగే ప్రజలు కూడా ఈ విషయంలో భాగస్వాములు కావాలని పిల్లలు, యువకుల ప్రవర్తనలో మార్పులు గమనిస్తే వెంటనే పోలీసులకు లేదా తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. యువత తాత్కాలిక ఆనందం కోసం జీవితాలను నాశనం చేసుకోవద్దని గంజాయి రహిత జిల్లాగా లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరు సహకరించాలని ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాగ్ స్క్వాడ్ సిబ్బంది శివరాజ్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# కష్టం ఫలించి- ఉద్యోగం వరించి



డిండి డిసెంబర్ 20,నిజంచెపుతాం:తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రూప్ -3 ఫలితాలలో నల్గొండ జిల్లా డిండి మండల కేంద్రానికి చెందిన నల్లగంతుల చందు జూనియర్ అసిస్టెంట్ గా ఎంపికయ్యారు. ప్రాథమిక విద్య ఉన్నత విద్య ప్రభుత్వ పాఠశాల కళాశాలలో కొనసాగింది. ప్రభుత్వ ఉద్యోగమే పరమావధిగా పట్టుదల ప్రదర్శించి తాజాగా గ్రూప్ ు 3 ఉద్యోగానికి ఎంపికై స్ఫూర్తిగా నిలిచారు. చందు తండ్రి డిండి మండల కేంద్రంలో ఫుట్ వేర్ షాప్నిర్వహిస్తున్నాడు. చందుకు స్థానికులు ప్రజాప్రతినిధులు, ప్రజలు అభినందనలు తెలిపారు.

# ఉపాధిహామీ పథకం పేరు మార్పు నిధుల కోత,విత్తన చట్ట బిల్లులను వెంటనే ఉపసంహరించుకోవాలి..

**- ఏఐకేఎంఎస్ డిమాండ్.**

బయ్యారం:డిసెంబర్.20.(నిజం చెపుతాం)సాయుక్త కిసాన్ మోర్చా కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా అఖిలభారత రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో వెంకట్రాంపురంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు చేస్తూ 40% నిధులను రాష్ట్ర ప్రభుత్వాలను భరించాలని తీసుకొచ్చిన బిల్లును,కేంద్ర విద్యుత్ సవరణ బిల్లు,విత్తన చట్ట బిల్లులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ జీవో ప్రతులనుదగ్ధం చేసి నిరసన తెలిపారు.ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి అఖిల భారత రైతుకు రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైతాంగం సంవత్సరంపైగా కనివిని ఎరగని రీతిలో పోరాడిన ఫలితంగా మోదీ సర్కార్ రైతాంగానికి క్షమాపణ చెప్పి రైతాంగ సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి లిఖితపూర్వకంగా హామీలు ఇవ్వడం జరిగిందని,ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వాటి అమలుకై పోరాడుతున్న రైతాంగ ఉద్యమాలను అనిసి వేస్తూ కనీస ప్రజాస్వామిక హక్కులను కాలరాశి వేస్తూ మందబలంతో ఉపసంహరించుకున్న చట్టాలను తిరిగి అమలు చేయుటకు పూనుకోవడమే రైతాంగాన్ని మరొకసారి మోసం చేయడమే అని అన్నారు.గ్రామీణ ఉపాధి పథకం పేరు మార్పు,నిధుల కోత పథకాన్ని నిర్వీర్యం చేయడంలో భాగమేనని అన్నారు.విద్యుత్ సవరణ బిల్లు. విత్తన చట్టం బిల్లును తీసుకురావడం అంటేనే




రైతాంగాన్ని వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడంలో భాగమేనని అన్నారు ఇప్పటికైనా మోడీ సర్కార్ రైతాంగానికి ఇచ్చిన హామీలను ఉపాధిహామీ బిల్లును,విద్యుత్ సవరణ బిల్లు,విత్తన చట్ట బిల్లులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.లేనియెడల రైతాంగ కోపాగ్నికి మోడీ సర్కార్ గురిగాక తప్పదని హెచ్చరిస్తున్నాం.మోడీ సర్కార్ అనుసరిస్తున్న రైతు,కార్మిక, ప్రజా వ్యతిరేకవిధానాలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు రామచంద్రుల మురళి. బొల్లం సోమక్క అజ్మీర రాజు. బండి ప్రభాకర్. వల్లాల బిక్షం. తూముల నరసింహారావు. కమటం వీరయ్య. రావుల వెంకటమ్మ కొండ సాయమ్మ. బచ్చలిరత్న. సెగ్గం సమ్మక్క. దిడ్డి భుజంగం. ఆలేటి రాము తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు ఇండ్లస్థలాలు ఇచ్చే స్థానిక ఎన్నికలకు వెళ్ళండి

**బిసిపిఐ నాయకులు సాకా రామకృష్ణ డిమాండ్.**

పిఠాపురం (నిజం రిపోర్టర్) డిసెంబర్ 20 వచ్చే స్థానిక పంచాయతీ, మున్సిపాలిటీ ఎన్ని కలు వెళ్ళేముందు పేదల ఇండ్లస్థలాలు ప్రక్రియ పూర్తి చేసి ఎన్నిక,కు వెళ్ళాలని డిమాండ్ చేస్తు గతప్రభుత్వం లో స్థానిక ఏడుకాలవలులోసేకరించిన స్థలాలు బాదితులక చూపించే కార్యక్రమం సిపిఐ నాయకులు సాకా రామకృష్ణ చేబట్టడంజరిగిఃది ఈసందర్భంగా రామకృష్ణ మీడియాలో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్గతప్రభుత్వంలో సేకరించిన భూమిని పరిశీలన చేసి మట్టి తో లేవొట్ రోడ్లు వసతులు కల్పించాలని ఆయన కోరారు బాదితులు సార్వాత్రిక ఎన్నికలు జరిగాక ఇండ్లస్థలాలుబాదితులఆవేదన పవన్ కళ్యాణ్ గారు పట్టించుకోలేదని మళ్ళీ స్థానిక ఎన్నికలకు సిద్ధం అవుతున్నారని స్థలాలు ఇచ్చేవరకు ఎన్నికలు జరగకుండా బోయ్ కట్ట చేస్తామని బాదితులు హెచ్చరించారు ఈకార్యక్ర



మంలో దళిత బహుజన పార్టీ జిల్లా నాయకులు రాజాలు నాగేశ్వరరావు, పిల్లి సుభాషిణి వి గౌరి పిల్లి శాంతి పిసూజాత శ్రీకోలు సత్యవతి తదితరులు పాల్గొన్నారు

# మండల స్థాయి గణిత టాలెంట్ టెస్ట్!!

జన్నారం,డిసెంబర్ 20,(నిజం చెపుతాం న్యూస్)జన్నారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఈరోజు "గణిత ప్రతిభ పరీక్ష" నిర్వహించారు.మండల విద్యాశాఖాధికారి నడిమెట్ల విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రశ్నాపత్రాలను విడుదల చేశారు.ఈ పోటీ పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తు పరీక్షలకు చాలా ఉపయోగకరంగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు.పరీక్షలు ధైర్యంగా రాయడానికి ముందుకు వచ్చిన వారిని ప్రోత్సహించిన ఆయన,గెలుపు ఓటములు సహజమని,పాల్గొనే వారందరూ జీవితంలో ప్రకాశించవచ్చని అన్నారు.మండలంలోని ప్రతి ఉన్నత పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు.మొదటి ,రెండవ,మూడవ స్థానాలు సాధించిన వారు జిల్లా స్థాయిలో కూడా ప్రతిభను కనబరిచి మన మండల రికార్డును కొనసాగించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో టీఎంఎఫ్ జన్నారం మండల అధ్యక్షుడు శ్రీపెల్లి సదానందం మాట్లాడుతూ టీఎంఎఫ్ (తెలంగాణ గణిత వేదిక) సూచనల మేరకు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా మంచిర్యాల జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రతి సంవత్సరం ఈ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు.విజేతలకు ఈ నెల 30వ తేదీన మంచిర్యాలలో జిల్లా స్థాయి పరీక్షల పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ పరీక్షలో విజేతలుగా ఇం



గ్లీష్ మీడియం విభాగం నుండి 1.ఎం.జస్వంత్,2.బి.రాజేష్,3.జె. ఆంజనేయ ప్రసాద్ వీరు ముగ్గురు కళాకారుడు జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల విజేతలు.తెలుగు మీడియం విభాగం నుండి 1.ఎస్ కె. ఆఫీయ అనామ్,2.జె. శ్రీవాణి కలమడుగు పాఠశాల నుంచి 3.ఆర్ దిలీప్ కుమార్ జెడ్ పి హెచ్ ఎస్ బాయ్స్ జన్నారం పాఠశాల నుంచి విజేతలుగా నిలిచారు.ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు శ్రీ కందుల తిరుపతి,మండల ప్రధాన కార్యదర్శి ముత్తె తిరుపతి,కోశాధికారి, ఉపాధ్యక్షులు అంజన్న,జాడి రాజన్న, వివిధ పాఠశాలలకు చెందిన గణిత ఉపాధ్యాయులు దార శ్రీనివాస్, ఇండ్ల మల్లేశం, ఇన్విజిలేటర్లు టీఎంఎఫ్ పాల్గొన్నారు.

# రైతులు ఇంటి నుండే యూరియాను బుక్ చేసుకోవచ్చు..కొత్త యాప్‌తో క్యూలైన్లకు చెక్...






**-వ్యవసాయ అధికారి కే.రాజు.**

బయ్యారం:డిసెంబర్.20.(నిజం చెపుతాం)కంది పంట క్షేత్ర దినోత్సవం సందరరేగా బయ్యారం పాక్స్ కార్యాలయంలో కంది పంట సాగు విస్తీరం పెంచడానికి రైతులు కృషి చేయాలని డాక్టర్ దిలీప్, ప్రోగ్రాం కోఆర్డినేటర్,కృషి విజ్ఞాన కేంద్రం, మల్యాల ప్రస్తుత యాసంగి పంటల సాగు మెలకువల గురించి డాక్టర్ క్రాంతి, శాస్త్రవేత్త రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చారు.ఇదే కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే.రాజు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన యూరియా పంపిణీ యాప్ గురించి రైతులకు అవగాహన కల్పించారు...అదేవిధంగా ఆయిల్ పామ్ సాగు విస్తీరం పెంచడానికి రైతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు...తదనంతరం వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు,రైతులతో కలిసి పెత్తాల గడ్డ, బయ్యారం గ్రామాలలో క్షేత్ర సందర్శన చేశారు.ఈ యొక్క క్షేత్ర పర్యటనలో భాగంగా వరి నారు దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,జీరో టిల్లేజ్ పద్ధతిలో సాగు చేస్తున్న మొక్క జొన్న పంటలలో తీసుకోవాల్సిన మెళకువలు,జీరో టిల్లేజ్ పద్ధతిలో మొక్కజొన్నను రైతులతో కలిసి నాటడం,వరి కొయ్యలను కాల్చకుండా రైతులకు అవగాహన కల్పించారు. కంది పంటలను కూడా సందర్శించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఫయాజ్ నాగరాజు,అఖిల్, తేజస్వి, పెత్తాల గడ్డ, బయ్యారం రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారు ఉచిత న్యాయ సహాయాన్ని వినియోగించుకోవాలి





**- సీనియర్ సివిల్ జడ్జి శాలినీ**

మహబూబాబాద్, 20,డిసెంబర్, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్ ) జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు ప్రాంగణంలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఆటో యూనియన్ ప్రతినిధులతో ఉచిత న్యాయ సహాయంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందించబడుతున్న ఉచిత న్యాయ సహాయ గోడపత్రికను అధికారికంగా విడుదల చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి శాలినీ షాకెల్లి మాట్లాడుతూ, సామాజిక, ఆర్థిక తదితర కారణాల వల్ల చట్టపరంగా తమ హక్కులను పొందలేకపోతున్న వారికి న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందించబడుతుందని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, 18 సంవత్సరాల లోపు పిల్లలు, ఎస్సీ, ఎస్టీ వర్గాలు, కార్మికులు, కస్టడీలో ఉన్న వ్యక్తులు, అలాగే వార్షిక ఆదాయం రూ.3 లక్షల లోపు ఉన్న వారు ఈ సేవలకు అర్హులని వివరించారు ఈ సమాచారాన్ని ప్రజల్లో విస్తృతంగా చేర్చేందుకు జిల్లా కేంద్రంలోని అన్ని ఆటోలపై గోడపత్రికలను అంటించి ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. న్యాయ సహాయం అవసరమైన వారు టోల్ ఫ్రీ నెంబర్ 15100ను సంప్రదించాలని సూచించారు బాల్య వివాహాలను నిరోధించడంతో పాటు చట్టపరమైన అవగాహనతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపిద్దామని ఆమె పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి స్వాతి మురారి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీ కృష్ణ తేజ్, పట్టణ 1వ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి, ట్రాఫిక్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ అరుణ్ కుమార్, ఆటో యూనియన్ ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నాణ్యమైన ఇసుక వాడడం లేదని సర్పంచ్ - ఉప సర్పంచ్ కి గ్రామస్థుల ఫిర్యాదు

నేరడిగొండ డిసెంబర్ 20 (నిజం న్యూస్, ప్రతినిధి ) అదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలో కుమారి గ్రామం నుండి గాజిలి గ్రామం మీదుగా కొకస్ మన్నూర్ వరకు చేపడుతున్న బీటి రోడ్డు నిర్మాణ పనులను స్థానిక గ్రామస్తులు తెలిపిన ప్రకారం కల్వర్టు నిర్మాణానికి మట్టితో కూడిన ఇసుక వాడుతున్నారని సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ కి గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో వెంటనే స్పందించిన సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి - లాస్మన్న, ఉప సర్పంచ్ ఆడెపు రవి ఐ టీ డీ ఏ జే ఈ సందీప్ కి సమాచారం అందించారు. సమాచారం తెలుసుకున్న జే ఈ సందీప్ సర్పంచ్ - ఉప సర్పంచ్ గ్రామస్థులతో తో కలిసి కల్వర్టు నిర్మాణ పనులను పరిశీలించారు. జె ఈ సందీప్ నాణ్యమైన ఇసుక నాణ్యమైన సిమెంట్ క్యూరింగ్ చేయాలనీ కాంట్రాక్ట్ కి సమాచారం అందించారు. గ్రామస్తులు చెప్పిన వెంటనే స్పందించిన సర్పంచ్ - ఉప సర్పంచ్ కి కృతజ్ఞతలు తెలిపారు.



# మూడవ విడతలో గెలుపొందిన నూతన సర్పంచులు ఉప సర్పంచులు

**. సన్మానించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

ఇచ్చోడ డిసెంబర్ 20 (నిజం చెపుతాం):ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాసంలో మూడో విడత ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ ఉప సర్పంచ్ లుశనివారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను మర్యాదపూర్వకంగాకలిశారు. ఈ సందర్భంగా గెలుపొందిన సర్పంచ్ ఉప సర్పంచ్ లకు శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. సవర్గావ్(నెరడిగొండ),తేజపూర్,వాగ్దారి, వడూర్గురుజ(గుడిహత్నూర్),జెండగూడ. బుద్దికొండ,బుర్కపల్లి,కొరటికల్ బి, బాబేర,బాబేరతాండ,గులాబ్ తాండ, బుగ్గరం,చిన్న బుగ్గరం,నారాయణ పూర్,మంజిరామ్ తాండ,అర్లి కే, పొచ్చర,బొరిగావ్,ఇస్పూర్,వాన్కపూర్ దేవులనాయక్ తాండ,వర్తమన్నూర్,తలమడుగుడోర్లి,వాంకిడి,తోషంతాండ,గోకొండ,మందబోడ, బీర్లగొంది,సీతాగొంది,బంధం,నిగినిసోయంగూడ,కుమారి,టెంబిమోర్ఘండి,లింగపూర్, మచ్చపూర్,చింతలబొరి,వైజాపూర్,మల్కాపూర్,సాకేర,కౌటబి,సుంకిడి,లింగట్ల గ్రామస్తులు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్,ఉప సర్పంచ్‌లను సన్మానించిన రాములు నాయక్!!

జన్నారం,డిసెంబర్ 20,(నిజం చెపుతాం న్యూస్)కామన్ పల్లి నూతన సర్పంచ్,ఉప సర్పంచ్ లుగా ఎన్నికైన పేరం శ్రీనివాస్,తేజావత్ భరత్ నాయక్ లను శనివారం రోజు సర్పంచ్ పేరం శ్రీనివాస్ నివాసంలో జన్నారం మండల్ బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బాణావత్ రాములు నాయక్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రాములు నాయక్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలు పేరం శంకరవ్వ,పేరం మానస చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు మూడోసారి పేరం శ్రీనివాస్ ను 102 ఓట్ల మెజారిటీతో గెలిపించుకోవడం చాలా గొప్ప విషయమని అన్నారు.అలాగే పేరం శ్రీనివాస్ కూడా గతం కంటే ఈసారి మరింత అభివృద్ధి చేసి ప్రజల గుండెల్లో మంచి స్థానం



సంపాదించాలన్నారు.ఈ కార్యక్రమంలో పేరం శంకరవ్వ,పేరం మానస,బాణావత్ సత్యవతి,తేజావత్ దివ్య తదితరులు పాల్గొన్నారు.

# చిన్న బుగ్గారంలో గ్రామస్తులకు పోలీసులకు మధ్య ఘర్షణ

నేరడిగొండ డిసెంబర్ 20 (నిజం న్యూస్, ప్రతినిధి )ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని చిన్న బుగ్గారం గ్రామంలో గ్రామస్తులకు పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చిన్న బుగ్గారం గ్రామంలో మూడవ విడత సర్పంచ్ ఎలక్షన్లో పోటీలో నిలబడి ఓడిపోయిన నాకు ఓటు వేయలేదని అక్కసుతో గ్రామంలోని రోడ్డుపై నుండి గ్రామస్తులు ఎవరు వెళ్లకుండా రోడ్డుపై ఎడ్ల బండిని పెట్టడంతో గ్రామస్తులు నేరడిగొండ ఎస్సై ఇమ్రాన్ ఖాన్ కు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న ఎస్సై పోలీస్ సిబ్బందితో చిన్న బుగ్గారం గ్రామానికి వెళ్లగా అక్కడ గ్రామస్తులకు పోలీసులకు మధ్య వాగ్వాదం చోటు



చేసుకోవడంతో కానిస్టేబుల్ కు గాయాలయ్యాయని స్థానికులు తెలిపారు.

# రైతులు యాప్ లోనే యూరియా బుక్ చేసుకోవాలి!!

**-జన్నారం మండల వ్యవసాయ శాఖ అధికారి - అంజిత్ కుమార్**

జన్నారం,డిసెంబర్ 20,(నిజం చెపుతాం న్యూస్)జన్నారం మండలంలోని పలు గ్రామాలకు సంబంధించిన రైతులు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫర్టిలైజర్ బుకింగ్ స్మార్ట్ యాప్ లోనే యూరియాను బుక్ చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి అంజిత్ కుమార్ తెలిపారు.వ్యవసాయశాఖ అధికారికంగా విడుదల చేసిన ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ను గూగుల్ ప్లే స్టోర్ నుండి గాని లేదా కింద ఇవ్వబడిన లింకు నుండి గాని డౌన్లోడ్ చేసుకొని రైతు భరోసా కు అనుసంధానమైన మొబైల్ నెంబర్ తో లాగిన్ అయి,ఓటిపి వెరిఫికేషన్ ద్వారా పట్టా పాస్ బుక్ నెంబర్,సాగు చేస్తున్న పంట,సాగు విస్తీర్ణం ఎంటర్ చేస్తే రైతులకు అవసరానుసారంగా యూరియా బ్యాగుల సంఖ్య యాప్ లో చూపిస్తుందని,తదుపరి మండలంలోని డీలర్ షాప్ ని ఎంపిక చేసి బుకింగ్ చేసుకోని తప్పనిసరిగా 24 గంటల లోపు వెళ్లి తీసుకోవాలని తెలిపారు.ప్రస్తుతం యూరియా మాత్రమే యాప్ లో అందుబాటులో ఉందని,డి ఏ పి/కాంప్లెక్స్ ఎరువులు ఇప్పటికీ పాత విధానంలోనే లభిస్తాయని తెలిపారు.పూర్తి వివరాలకు వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని కోరారు.

# గంగపూర్ గ్రామ సర్పంచ్‌ను సన్మానించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

గుడిహత్నూర్ బజారత్నూర్ డిసెంబర్ 20 (నిజం చెపుతాం ప్రతినిధి)బజార్ హత్నూర్ మండలంలోని గంగపూర్ గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన పర్చ టెకం సుభాష్ ని ఈరోజు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సన్మానించి అభినందించారు.మున్ముందు కూడా ఇలాగే ప్రజల మన్ననలు పొంది, ముందుకు వెళ్లాలని ఆశీర్వదించారు, ఈ కార్యక్రమం లో స్థానిక బి అర్ ఎస్ నాయకులు, గ్రామస్థులు ఉన్నారు,



# ఒక్క ఓటుతో ఓడిపోయిన ముత్నూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి పవర్ రాం కిషన్‌ను సన్మానించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్

**- ఉప సర్పంచ్ ప్రవీణ్ కుమార్**

గుడిహత్నూర్ డిసెంబర్ 20 (నిజం చెపుతాం ప్రతినిధి)లినేరడిగొండ మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ గుడిహత్నూర్ మండలంలోని ముత్నూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో కేవలం ఒక్క ఓటుతో ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థి పవర్ రాం కిషన్ను సన్మానించారులిఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ, ఒక్క ఓటు తేడాతో ఓడిపోయినా ప్రజల ఆదరణ స్పష్టంగా కనిపిస్తోందని, పవర్ రాం కిషన్ భవిష్యత్తులో మరింత బలంగా రాజకీయాల్లో కొనసాగాలని ప్రోత్సహించారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ఆయనకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు అదే విధంగా ముత్నూర్ గ్రామ పంచాయతీ నూతన ఉప సర్పంచ్ పవర్ ప్రవీణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో మల్లారి,రాథోడ్ సుభాష్,జాదవ్ మిథున్,పవర్ ప్రేమ్ సింగ్,పవర్ సురేష్, ధర్మం సింగ్, పవర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు



# మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప సర్పంచ్‌కు సన్మానం

ఇచ్చోడ డిసెంబర్ 20(నిజం చెపుతాం) : ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికలలో ఘన విజయం సాధించిన జలే జాకు కు అలాగే ఉప సర్పంచ్ గా ఎన్నుకోబడ్డ శిరీష్ రెడ్డికి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఫస్ట్ వార్డ్ మెంబర్ సభ్యురాలు అనసూయా, సెకండ్ వార్డు నెంబర్ సభ్యులు పెరుమండ్ల స్వామికి శుభాకాంక్షలు తెలుపుతూ విజయానికి కారకులైన మాజీ ఎంపీపీ నిమ్మలపితంరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు అర్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇచ్చోడ మండల అధ్యక్షులు కళ్లెం నారాయణరెడ్డి, కాలనీవాసులు బొజ్జ రవి, సిరిసిల్ల భూమయ్య, దుబ్బాక సుభాష్, కొత్తూరు లక్ష్మణ్, అనేలా లక్ష్మణ్, అనేలా చింటూ,శివ, గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# జైనథ్ సర్పంచ్ మమత జగదీష్ రెడ్డికీ ఘన సన్మానం

ఇచ్చోడ డిసెంబర్ 20(నిజం చెపుతాం): అదిలాబాద్ జిల్లా జైనథ్ మండల కేంద్రంలో గడ్డం మమత జగదీశ్ రెడ్డినీ అదేవిధంగా వార్డు మెంబర్లకు ప్యూర్ డైరీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎండి ఆన్సర్ ఘనంగా సన్మానించారు .శనివారం ఆయన మాట్లాడుతూ తన ప్రియ మిత్రుడు గడ్డం జగదీష్ రెడ్డి ఎన్నో సంవత్సరాల నిరీక్షణ కల ఇప్పుడు సర్పంచ్ గా గెలిచిన సందర్భంగా జైనథ్ గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఆయనను కోరారు .ఈ కార్యక్రమంలో ఇర్ఫాన్ హైమత్, సేల్స్ మేనేజర్ రాకేష్, సిబ్బంది శ్రీకాంత్, సుశీలు గ్రామస్తులు ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# గెలుపు ఓటములు సహజం

**అధైర్య పడవద్దు అండగా ఉంటా - ఆడే గజేందర్**

నేరడిగొండ డిసెంబర్ 20(నిజం న్యూస్, ప్రతినిధి ):ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం లోని వాడూర్ గ్రామంలో సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన వదూర్ సర్పంచ్ అభ్యర్థి బుక రాములు తో మాట్లాడిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్.ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థి నీ ఆడే గజేందర్ కలిశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల్లో ఓటమి తాత్కాలికమేనని, అధైర్యపడకుండా ప్రజల కోసం పని చేస్తే భవిష్యత్తులో మంచి అవకాశాలు వస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరికీ తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.వారి వెంట కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.



# లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేత.

పాలేరు, కూసుమంచి. డిసెంబర్ 20 ( నిజం చెపుతాం న్యూస్)జుజ్జుర్లరావుపేట గ్రామానికి చెందిన మల్లెబోయిన నవ్య కు కళ్యాణ లక్ష్మి చెక్కును కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల జీవన్ రెడ్డి,కలకొండ పున్నయ్య, దాట్ల అనూష, శేఖర్ రెడ్డి, జిల్లపల్లి ఉప్పయ్య, పాల్గొనడం జరిగింది.



# హక్కులు - భద్రతే టిడబ్ల్యూజేఎఫ్ ( హెచ్- 2843) లక్ష్యం

**ప్రెస్ క్లబ్ నుంచే సభ్యత్వ కార్యక్రమానికి శ్రీకారం.**

పాలేరు, డిసెంబర్ 20 ( నిజం చెపుతాం న్యూస్)జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, జీవన భద్రత, గౌరవాన్ని లక్ష్యంగా పెట్టుకుని తెలంగాణహెచ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ – హెచ్–2843) ఆధ్వర్యంలో ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి జర్నలిస్టులు స్వచ్ఛందంగా తరలివచ్చి సంఘంలో చేరారుఈ సందర్భంగా టి.సంతోష్ చక్రవర్తి మాట్లాడుతూ టిడబ్ల్యూజేఎఫ్ కేవలం యూనియన్ మాత్రమే కాదని, ఇది జర్నలిస్టుల కుటుంబమని అన్నారు. వృత్తిలో ఎదురయ్యే ఒత్తిళ్లు, అవమానాలు, అనిశ్చితి పరిస్థితుల్లో జర్నలిస్టులకు అండగా నిలవడమే సంఘ ధ్యేయమని స్పష్టం చేశారు. ఇక్కడ వ్యక్తిగత ద్వేషాలు, రాజకీయ రంగులు లేవని, జర్నలిస్టుల సమస్యలే కేంద్రబిందువని పేర్కొన్నారు.ఇతర యూనియన్లలో ఉన్న జర్నలిస్టులకు భరోసా ఇస్తూ, ఎవ్వరూ భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. రాబోయే రోజుల్లో అక్రిడిటేషన్, సంక్షేమ పథకాలు, జీవన భద్రత వంటి అంశాలపై నిర్మాణాత్మక ఉద్యమాలు, శాంతియుత పోరాటాలు చేపట్టేందుకు అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అర్వపల్లి నగేష్, అంతోటి శ్రీనివాస్, వందనపు సామ్రాట్, కందరబోయిన నాగకృష్ణ, అమరబోయిన ఉపేందర్, కాసోజు శ్రీధర్, కప్పల మధు, కుంభం రవికుమార్, ఈ. వెంకటరావు, ఎన్. స్వాతి, రాంబాబు, శిల్ప, శ్రీనివాస రావు, నక్క లక్ష్మయ్య, రామకృష్ణ, డి. రాంచందర్, బొల్లి రమేష్, పి. సంతోష్ కుమార్, గంటెల కుమార్, ఏ.వెంకట నరసింహారెడ్డి, గౌరవరపు జగదీష్, కొప్పు రావూరి రఘువీర్, కుక్కల నాగభూషణం, పర్సా వెంకట్ గౌడ్, దోర్నాల బాబు, షేక్ సిరాజుద్దీన్, ఇమాన్యువల్, ఎస్.కె. సొందు మియా, ఏ.మధు తదితరులు పాల్గొని టిడబ్ల్యూజేఎఫ్ ( హెచ్–2843) కు సంఘీభావం ప్రకటించారు.




# అధికార పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం - ఆడే గజేందర్

**. కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ మాజీ ఎంపిటిసి**

**.కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఆడే గజేందర్**

ఇచ్చోడ డిసెంబర్ 20(నిజం చెపుతాం):నేరడిగొండ మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో శనివారం బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ సమక్షంలో ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఎంపీటీసీ ఇందల్ సింగ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఇందల్ సింగ్‌ను పార్టీలోకి ఆహ్వానించారు ఇందల్ సింగ్‌తో పాటు పద్వాల్ కబీర్ సింగ్, ఫతే సింగ్, రాం సింగ్, కాలే జితేందర్, ఉపడే అశోక్, గౌతం వాగ్మేరే, కైలాష్ రబ్డే, షేర్ సింగ్, ఊతం పాడ్వాల్‌లు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ అధికార పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని, అందుకే ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ సంఖ్యలో సర్పంచ్ స్థానాలను గెలుచుకుందని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తామని ఈ సందర్భంగా ఆయన ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జెల్కే పాండురంగ్, నాయకులు జంగుబాపు, సల్మాన్,గువ్వల రాజు, రాం సింగ్,రాథోడ్ బాబు,గణేష్,గోకుల్, షేరు తదితరులు పాల్గొన్నారు.



# టిఆర్ఎస్(డి) పార్టీ జిహెచ్ఎంసి, ఎంపీటీసీ,జెడ్,పి టి,సిఎన్నికల్లో పోటీ చేస్తుంది

**టిఆర్ఎస్( డి) పార్టీ అధ్యక్షులు నరాల సత్యనారాయణ**

భద్రాచలం డిసెంబర్ 20(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:టిఆర్ఎస్ (డి )పార్టీ రాబోయే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలతో పాటు ఎంపీటీసీ,జడ్పిటిసి, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తుంది కావున పార్టీ శ్రేణులు సిద్ధం కాగలరని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ కోరారు డిసెంబర్ 28వ తారీఖున హైదరాబాదులోని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలో గల నేరేడ్మెట్ ప్రాంతంలో ఉన్న అంబేద్కర్ భవన్లో ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగే రాష్ట్రస్థాయి విస్తృత సమావేశంలో కార్పొరేషన్ ఎన్నికల ప్రకటన చేయడం జరుగుతుందని రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు.టిఆర్ఎస్ ( డి) పార్టీ ఆధ్వర్యంలో ఏర్పడిన తెలంగాణ పొలిటికల్ జేఏసీలో వివిధ రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు, తెలంగాణ ఉద్యమకారుల సంఘాలు చేరినాయి కాబట్టి జనవరిలో తెలంగాణ ఉద్యమకారులకోసం"ఇందిరాపార్కు వద్ద3000 మందితో జరిగే ధర్నాను విజయవంతం చేయవలసి ఉంటుంది. అదే విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని 4000 మందితో ధర్నా చేయవలసిన బాధ్యత ఉన్నది కావున టిఆర్ఎస్ ( డి) ప్రధాన భూమిక పోషించాలని టిఆర్ఎస్ ( డి) వ్యవస్థాపక అధ్యక్షులు, తెలంగాణ పొలిటికల్ జెఎసి చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారుఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ ( డి) జిల్లా ప్రధాన కార్యదర్శి తెల్లం రాణి, జిల్లా ఉపాధ్యక్షురాలు పాల సృజన పాల్గొన్నారు.




# అధైర్య పడవద్దు.. అండగా ఉంటా ఆడే గజేందర్

ఇచ్చోడ డిసెంబర్ 20 అ(నిజం చెపుతాం): మూడో విడత ఎన్నికల్లో ఓటమి తాత్కాలిక మేనని, అధైర్యపడకుండా ప్రజల కోసం పని చేయాలని అని ఇటీవలే ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన వదూర్ సర్పంచ్ అభ్యర్థి బుక రాములు తో మాట్లాడిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ మూడో విడత ఎన్నికల్లో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థి నీ ఆడే గజేందర్ కలిశారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ, ఎన్నికల్లో ఓటమి తాత్కాలికమేనని, అధైర్యపడకుండా ప్రజల కోసం పని చేస్తే భవిష్యత్తులో మంచి అవకాశాలు వస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరికీ తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులున్నారు.



# యడవల్లి రాంరెడ్డి అంతిమ యాత్రలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు

**- రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,**

**- రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.**

పాలేరు, డిసెంబర్ 20 ( నిజం చెపుతాం న్యూస్ )20.12.2025 ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యడవల్లి రాంరెడ్డి అంతిమ యాత్రలో రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొని,.రాంరెడ్డి పాడె మోసి,నివాళులు అర్పించారు.



# క్లబ్బు నిబంధనలను ఉల్లంఘించిన కారణంగా జనరల్ సెక్రెటరీ పదవి నుండి ఎడారి శివరామకృష్ణ తొలగింపు.

భద్రాచలం డిసెంబర్ 25(నిజం చెపుతాం న్యూస్) పెద్దనాన్నది కొత్తగూడెం జిల్లా:జనరల్ సెక్రెటరీ పదవి నుండి ఎడారి శివ రామకృష్ణని తొలగించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చెన్నం హనుమంతరావు.గత కొద్ది రోజుల క్రితమే క్లబ్ నిబంధనలను ఉల్లంఘించిన కారణంగా తోలగించడం జరిగింది.అధ్యక్షుడు చెన్నం హనుమంతు.బూర్గంపాడు "ప్రెస్ క్లబ్ మీడియా సొసైటి" ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా క్లబ్ సభ్యులతో తీర్మానం చేసి ప్రెస్ క్లబ్ సెక్రెటరీ గా ఉన్న ఎడారి శివరామకృష్ణ ని గత కొద్ది రోజుల క్రితమే తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చెన్నంహనుమంతరావు మాట్లాడుతూ, ప్రెస్ క్లబ్ యొక్క నియమ నిబంధనలను ఉల్లంఘించినందుకు పని పట్ల అశ్రద్ధ, నిర్లక్ష్య ధోరణి వల్ల ప్రెస్ క్లబ్ సభ్యుల తీర్మానం తో అతని తక్షణమే తొలగించడం జరిగిందని,అంతేకాకుండా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నైన నాపై సోషల్ మీడియాలో అసత్య ప్రసారాలు చేశాడు. క్లబ్ కి సంబంధం లేని వ్యక్తులు తీసుకువచ్చి తనే స్వయంగా ప్రెసిడెంట్ అని ప్రకటించుకున్నాడు. ఆ వ్యక్తికి బూర్గంపాడు ప్రెస్ క్లబ్ మీడియా సొసైటీ కి ఎలాంటి సంబంధం లేదు.కావున మండల ప్రజలు, రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులుగమనించగలరు.ఎప్పటిలాగే మీ అందరి ప్రేమాభిమానాలు ఇలానే ఉండాలని కోరుకుంటూ బూర్గంపాడు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చెన్నం హనుమంతరావు.

## మణుగూరు మున్సిపాలిటీ అధికారులతో సమీక్ష సమావేశం

**-ంపినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు డిసెంబర్ 20 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న మౌలిక సదుపాయాలపై పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మున్సిపాలిటీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావుతో పాటు సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పారిశుధ్యం, తాగునీటి సరఫరా, అంతర్గత రహదారుల అభివృద్ధి, వీధిదీపాల నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థ తదితర అంశాలపై ఎమ్మెల్యే విస్తృతంగా చర్చించారు. ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను వెంటనే గుర్తించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ప్రతి పని నాణ్యతతో పాటు నిర్ణీత గడువుల్లో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రెయిన్ కాలువల పనుల పురోగతిపై మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావును వివరాలు అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో నీరు నిలవకుండా సమర్థవంతమైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ప్రజలకు నిరంతర నీటి సౌకర్యం కల్పించాలని అధికారులకు ఆదేశించారు.అనంతరం ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి ఇళ్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని, ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పూర్తి పారదర్శకతతో పథకం అమలు చేయాలని మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావుతో పాటు అధికారులకు సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు మాట్లాడుతూ, ఎమ్మెల్యే సూచనల మేరకు అన్ని అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు మున్సిపాలిటీ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తారని తెలిపారు.

## పేదల బియ్యం బజార్‌కు తరలింపు - ఎర్రుపాలెం మండలం నరసింహాపురంలో బట్టబయలు

**25 క్వింటాల రేషన్ బియ్యం అక్రమ రవాణా - డీలర్‌పై తీవ్ర ఆరోపణలు**
**రేషన్ షాప్ నుంచి నేరుగా బ్లాక్ మార్కెట్‌కు - గ్రామస్తుల పట్టు**
**శుక్రవారం రాత్రి పట్టుబడ్డ రేషన్ బియ్యం అక్రమ రవాణా**




మధిర డిసెంబర్ 20 నిజం చెపుతాం మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలం నరసింహాపురం గ్రామంలో అక్రమ రేషన్ బియ్యం రవాణా ఘటన వెలుగులోకి వచ్చింది. గ్రామంలోని ప్రభుత్వ రేషన్ షాప్ నుంచి సుమారు 25 క్వింటాల బియ్యాన్ని అక్రమంగా వాహనంలో తరలిస్తున్న సమయంలో శుక్రవారం రాత్రి అప్రమత్తమైన గ్రామస్తులు ఆ వాహనాన్ని అడ్డుకుని నిలిపివేశారు. శుక్రవారం రాత్రి రేషన్ దుకాణం వద్ద నుంచి అనుమానాస్పదంగా బియ్యం లోడుతో బయలుదేరిన వాహనాన్ని గమనించిన గ్రామస్తులు వెంటనే స్పందించి వాహనాన్ని ఆపారు. ప్రభుత్వ పేదలకు పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా విక్రయించేందుకు తరలిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు అక్రమ బియ్యం రవాణా వెనుక రేషన్ డీలర్ షేక్ జాని మియా ఉన్నాడని, ఆయనే రేషన్ బియ్యాన్ని బయట మార్కెట్‌లో అమ్ముతున్నాడనే ఆరోపణలు గ్రామంలో తీవ్రంగా వినిపిస్తున్నాయి. పేదలకు అందాల్సిన బియ్యాన్ని దుర్వినియోగం చేస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారువిషయం తెలుసుకున్న గ్రామస్తులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వాహనాన్ని పరిశీలించారు. వాహనంలో ఉన్న బియ్యం రేషన్ బియ్యమేనని ప్రాథమికంగా నిర్ధారించినట్లు తెలుస్తోంది.ఈ ఘటనకు సంబంధించిన వివరాలను పోలీసులు నమోదు చేసి, బియ్యం ఎవరి ఆదేశాల మేరకు తరలిస్తున్నారు, దీనిలో డీలర్ పాత్ర ఎంతవరకు ఉందనే అంశాలపై విచారణ చేపట్టారు. అలాగే సంబంధిత పౌరసరఫరాల శాఖ అధికారులకు కూడా సమాచారం అందించినట్లు సమాచారం.అక్రమ రేషన్ బియ్యం రవాణాతో పేదల హక్కులు హరించబడుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ, డీలర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పర్యవేక్షణ పెంచాలని డిమాండ్ చేస్తున్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం.

**పది రోజుల్లో అక్రిడిటేషన్ కార్డుల జీవో.**
**వచ్చే ఏడాది ఇళ్ల స్థలాల కేటాయింపు పై తీపి కబురు.**
**టీడబ్ల్యూజేఎఫ్ మహాసభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటన.**



File Photo

పాలేరు. డిసెంబర్ 20 ( నిజం చెపుతాం న్యూస్ )జర్నలిస్టుల చిరకాల వాంఛలైన అక్రిడిటేషన్ కార్డులు, ఇళ్ల స్థలాల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ( టీ డబ్ల్యూ జె ఎఫ్ ) జిల్లా మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరుకావాల్సి ఉంది. అయితే అనివార్య కారణాల వల్ల అత్యవసరంగా హైదరాబాద్ వెళ్లాల్సి రావడంతో మంత్రి ఫోన్ ద్వారా జర్నలిస్టులను ఉద్దేశించి ప్రసంగించారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకోబోయే కీలక నిర్ణయాలను ఈ సందర్భంగా వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్న అక్రిడిటేషన్ కార్డుల ప్రక్రియ తుది దశకు చేరుకుందని మంత్రి పొంగులేటి తెలిపారు. రాబోయే పది రోజుల్లోనే దీనికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు (జీవో) విడుదల చేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కార్డులు అందేలా చర్యలు తీసుకుంటామని ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారుజర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఇప్పటికే లోతుగా చర్చించామని మంత్రి పేర్కొన్నారు. గతంలో సుప్రీంకోర్టు ఉత్తర్వులు, న్యాయపరమైన చిక్కుల వల్ల కొంత ఆలస్యమైందని అయితే వాటన్నింటినీ అధిగమించి వచ్చే ఏడాది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం తరపున తీపి కబురు అందిస్తామని ప్రకటించారు. జర్నలిస్టుల ఆత్మగౌరవాన్ని కాపాడటం తమ ప్రభుత్వ బాధ్యతని ఆయన ఉద్ఘాటించారు.టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభలు ఘనంగా నిర్వహించుకోవడం పట్ల మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడుతున్న సంఘం నాయకులను, సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో భారీ పోలీసు తనిఖీలు: 70 వాహనాలు స్వాధీనం

**భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ పర్యవేక్షణలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్**



భద్రాచలం డిసెంబర్ 20(నిజం చెపుతాంన్యూస్) భద్రాద్రి కొత్తగూడెంజిల్లా:భద్రాచలం:పట్టణంలోశాంతిభద్రతలను పరిరక్షించే లక్ష్యంతో,భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ పర్యవేక్షణలో శనివారం ఉదయం భద్రాచలంలో భారీ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. సుమారు 100 మంది పోలీసు సిబ్బందితో రాజపేట కాలనీ మరియు జగదీష్ కాలనీలలో ఈ ఆపరేషన్ చేపట్టారు. ఈ దాడుల సందర్భంగా పోలీసులు సుమారు 300 ఇళ్లలో క్షుణ్ణంగా సోదాలు నిర్వహించారు. అనుమానిత వ్యక్తుల వివరాలను సేకరించడంతో పాటు, స్థానిక నివాసితులకు భద్రతపై అవగాహన కల్పించారు. నేరాలను నియంత్రించడానికి మరియు సంఘవిద్రోహ శక్తుల కదలికలపై నిఘా ఉంచడానికి ఇటువంటి తనిఖీలు అవసరమని ఏఎస్పీ తెలిపారు. ఈ దాడుల సమయంలో, రాజపేట కాలనీలో పోలీసులు 80 లీటర్ల మద్యం మరియు సరైన పత్రాలు లేని పలు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాహనాల్లో 65 ద్విచక్ర వాహనాలు, 5 ఆటోలు ఉన్నాయి. మొత్తం 70 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. తమ వాహనాలను తిరిగి పొందడానికి యజమానులు అసలు పత్రాలను చూపించాలని వారు సూచించారు. కాలనీలలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు దాక్కుని ఉన్నా లేదా అనుమానాస్పదంగా కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ కోరారు.దాడులలో పట్టణ సీఐ, ఎస్ఐలు, ఏఎస్ఐలు, సీఆర్పీఎఫ్ ప్రత్యేక బృందం మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రాములోరి సేవలో ఎమ్మెల్యే తెల్లం

**శ్రీ సీతారామచంద్ర స్వామి వారి వైకుంఠ ఏకాదశి ఉత్సవాలలో భాగంగా "మత్స" అవతారంలో స్వామి వారు దర్శనం.**



భద్రాచలం డిసెంబర్ 20(నిజం చెపుతాం న్యూస్) మంత్రాన్ని కొత్తగూడెం జిల్లా:భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం నందు వైకుంఠ ఏకాదశి ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు "మత్స అవతారం"లో స్వామి వారు భక్తులకి దర్శనం ఇచ్చారు.అనంతరం పురవీధుల్లో ఊరేగింపుగా మిథిలా స్టేడియంకు స్వామి వారి పల్లకిని తన భుజాల పై ఎత్తుకొని స్వామివారి సేవ కృపకు భాగస్వామిలైన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి దామోదర్ఈ కార్యక్రమంలో మండల అధికారులు, దేవస్థానం అధికారులు, మండల నాయకులు, పట్టణ ప్రముఖులు, స్వచ్ఛంద సేవకులు, స్వామి వారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

## పంట అవశేషాల దహనంతో పర్యావరణానికి ముప్పు

**- వరి కడ్డలను కాల్చవద్దు**
**- నేల సారాన్ని కాపాడుకుందాం..**
**- రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ అధికారులు**
**- వ్యవసాయ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణరావు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు డిసెంబర్ 20 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో వరి పంట కోతల అనంతరం పొలాల్లో మిగిలే పంట అవశేషాలు (కడ్డలు) కాల్చడం వల్ల కలిగే తీవ్ర నష్టాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయి కార్యక్రమం నిర్వహించారు.మణుగూరు మండల వ్యవసాయ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణరావు శనివారం మణుగూరు, అన్నారం, కట్టుమల్లారం గ్రామాల్లోని వరి పొలాలను సందర్శించి రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. ఈ సందర్భంగా పొలాల్లో వరి కడ్డలను తగలబెట్టవద్దని ఆయన రైతులకు స్పష్టంగా సూచించారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల వాతావరణంలో తీవ్ర గాలి కాలుష్యం ఏర్పడటమే కాకుండా, భూమిలో ఉన్న సేంద్రియ పదార్థాలు, కీలక పోషకాలు నశిస్తాయని వివరించారు. ముఖ్యంగా భూమి సారాన్ని పెంచే సూక్ష్మజీవులు పూర్తిగా నాశనమవుతాయని, దీని ప్రభావం దీర్ఘకాలంలో సాగు భూమి నిస్సారంగా మారడానికి దారితీస్తుందని హెచ్చరించారుకడ్డలు కాల్చకుండా వాటిని నేలలో కలిపే పద్ధతులు, పశువులకు మేతగా వినియోగించడం, సేంద్రియ ఎరువుల తయారీ వంటి పర్యావరణహిత మార్గాలను రైతులు అవలంబించాలని సూచించారు. ఇలా చేయడం వల్ల భూమి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు పంట దిగుబడులు కూడా పెరుగుతాయని ఆయన వివరించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో రైతుల పాత్ర ఎంతో కీలకమని, నేటి నిర్ణయాలే రేపటి తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందిస్తాయని పేర్కొన్నారు. రైతులు బాధ్యతతో వ్యవహరించి పంట అవశేషాల నిర్వహణలో పర్యావరణహిత విధానాలను అనుసరించాలని కోరారు.ఈ అవగాహన కార్యక్రమంలో కట్టుమల్లారం గ్రామ సర్పంచ్ జెగిడి ప్రసాద్‌తో పాటు కొర్సా చంద్రయ్య, మేడా నాగేశ్వర రావు, కొప్పుల వాసు, ముత్యాల వెంకటేశ్వర్లు, కలం పాపారావు, కుర్రు యేసుబాబు, కుంజా వీరభద్రం తదితర రైతులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ చట్టాన్ని నీరుగార్చే బిల్లును ఉపసంహరించుకోవాలి

**జి రామ్ జి ఉపాధి బిల్లును ఉపసంహరించుకోవాలి...**
**బిల్లు ప్రతులు దగ్ధం చేసి నిరసన తెలియజేసిన సిపిఎం**



భద్రాచలం డిసెంబర్ 20(నిజం చెపుతాంన్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:కేంద్రంలో అధికారంలో వున్న బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ పార్లమెంట్‌లో జి రామ్ జి ఉపాధి బిల్లును ప్రవేశపెట్టింది. వ్యవసాయ కార్మికులకు, పేదలకు తీవ్రంగా నష్టం చేసే ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బిల్లు ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామిలు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన అంగ బలంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దుచేసి ఆ స్థానంలో జి రాంజీ ఉపాధి బిల్లును తీసుకురావడం జరిగిందని ఇది దేశంలోని వ్యవసాయ కార్మికులకు, పేద రైతులకు తీవ్ర నష్టమని అన్నారు. పాత బిల్లుకు సంబంధించి మహాత్మా గాంధీ పేరు మాత్రమే మారుస్తున్నామని ఇది మెరుగైనటువంటి బిల్లు అని 100 రోజుల పని 125 రోజులు పెంచుతున్నామని ఎన్ డి ఏ పార్లమెంటులో వాదించడం దుర్మార్గమని అన్నారు. కోట్లాదిమంది గ్రామీణ వ్యవసాయ కార్మికులు ఇతర పేదలకు భరోసాగా ఉన్న 100 రోజులు పని కల్పించే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దు చేయాలని ఆలోచన బిజెపి ప్రభుత్వం అనేక సంవత్సరాలుగా ప్రయత్నం చేస్తూ వచ్చిందని ఈ ఆలోచన తుది రూపం జి రామ్ జి బిల్లు ద్వారా శనివారం ఇచ్చిందని అన్నారు. జి రామ్ జి బిల్లు ద్వారా గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కాస్త పథకం రూపంలోకి మార్పు చేశారని వారు విమర్శించారు. రానున్న కాలంలో గ్రామీణ పేదలు పనిని హక్కుగా పొందే అవకాశం ఉండదని అన్నారు. జి రాంజీ ఉపాధి బిల్లులో 60 శాతం కేంద్ర ప్రభుత్వం నిధులు 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని పేర్కొనటం ఉపాధి చట్టాన్ని నీరుగార్చటమే అన్నారు. దీనివల్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దయాదాక్షిణ్యాల మీదనే ఈ పథకం అమలు కావడానికి అవకాశం ఉందని విమర్శించారు. పని ప్రదేశాలలో యంత్రాల వినియోగం పై ఉన్న నిషేధాన్ని కూడా ఈ బిల్లులో ఎత్తివేశారని, ఇది కాంట్రాక్టర్లకు అనుకూలమైన నిర్ణయం అని అన్నారు. 2004 లో సిపిఎం వామపక్ష పార్టీల సపోర్టుతో ఏర్పడిన యూపీఏ ప్రభుత్వంపై వత్తిడి చేసి గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని సిపిఎం వామపక్ష పార్టీలు తీసుకువచ్చాయని గుర్తు చేశారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా ఇచ్చి చట్టాన్ని రద్దు చేయడం వల్ల కోట్లాదిమంది పేదలకు నష్టం వాటిల్లనున్నదని వారు అన్నారు. తక్షణమే జీ రామ్ జీ ఉపాధి బిల్లును ఉపసంహరించుకొని పాత గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్ పట్టణ కమిటీ సభ్యులు ఎన్ నాగరాజు,యు జ్యోతి,అజయ్ కుమార్, కుంజ శ్రీనివాస్, ఎస్ ఉపేంద్ర,కోరాడ శ్రీనివాస్,ఏ. రత్నం, చుక్కా మాధవరావు కొలగాని రమేష్, రాఘవయ్య, సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ శాఖ కార్యదర్శి దుర్గారావు, సీత, ఎస్ఎఫ్ఐ నాయకులు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు...




గండిపేట్, డిసెంబర్ 20 (నిజం చెప్తాం): హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలను విద్యాశాఖ టీఎన్జీవో యూనియన్ స్కూల్ ఎడ్యుకేషనల్ డిపార్ట్మెంట్ జిల్లా అధ్యక్షుడు కేఆర్. రాజ్ కుమార్, కార్యదర్శి ఎం. భాస్కర్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షుడు ఎం. జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ఎం. హుస్సేనీ ముజీబ్, టీఎన్జీవోఎస్ యూనియన్ నాయకులు వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, విక్రమ్, శ్రీనివాస్ తో పాల్గొన్నారు. పాటు నాయకులు క్రిస్మస్ వేడుకల్లో

# అంబర్‌పేట్ నియోజకవర్గ అభివృద్ధిపై ఇన్చార్జ్ మంత్రిని కలిసిన ప్రజాప్రతినిధులు


అంబర్పేట్ డిసెంబర్ 20 ( నిజం చెపుతాం )ఈరోజు అంబర్‌పేట్ శాసనసభ్యులు శ్రీ కాలేరు వెంకటేష్ ఆధ్వర్యంలో జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్ ని అంబర్‌పేట్ కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో బాగ్ అంబర్‌పేట్ కార్పొరేటర్ శ్రీమతి బి. పద్మ వెంకట్ రెడ్డి , శ్రీమతి అమృత గారు, శ్రీమతి కన్నా ఉమా రమేష్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంబర్‌పేట్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ముఖ్యమైన సమస్యలను ఎమ్మెల్యే మంత్రివర్యులకు వివరించారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని, అలాగే కొత్తగా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు వెంటనే కేటాయించాలని వినతిపత్రాన్ని కార్పొరేటర్లతో



కలిసి మంత్రివర్యులకు అందజేశారు.నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి దృష్ట్యా ఇన్చార్జ్ మంత్రిగా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులు కోరారు.

# నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఎమ్మెల్యే కసిరెడ్డి సన్మానం

మాడ్గుల డిసెంబర్ 20(నిజం చెపుతాం): మాడ్గుల మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హైదరాబాదులోని ఆయన నివాసంలో సన్మానించారు.ఈ మేరకు మండలంలోని గుడి తండా కు చెందిన సర్పంచ్ మధును, అప్పారెడ్డిపల్లికి చెందిన కాసా సత్యనారాయణ ను జయరాం తండాకు చెందిన బాలు నాయక్ ను పకీర తండాకు చెందిన శారద శ్రీను నాయక్ ల ను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శనివారం సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఆదర్శ సర్పంచులు గా పేరు తెచ్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాడ్గుల తాజా మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, జగదీష్, మండలంలోని వివిధ



గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలు, చిన్నారుల రక్షణ కోసం.. డబ్ల్యూ, సీఎస్ డబ్ల్యూ

శేరిలింగంపల్లి, డిసెంబర్ 20 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - మహిళలు చిన్నారుల భద్రతకు సైబరాబాద్ విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన పర్యవేక్షణలో 13.12.2025 నుంచి 19.12.2025 వరకు అనేక చర్యలు చేపట్టారు. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో ఆరుగురు సెక్స్ వర్కర్లు, 11 మంది ట్రాన్స్‌జెండర్లను అదుపులోకి తీసుకున్నారు. 2 పిటా కేసులు నమోదు చేశారు. ఆరుగురు బాధితులను పోలీసులు రక్షించారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. షీ టీం బృందాలు ఈ వారం మొత్తం 137 డెకాయ్ ఆపరేషన్లు చేశారు. బహిరంగ ప్రదేశాల్లో అసభ్యకర ప్రవర్తనకు పాల్పడిన 66 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. మహిళల నుండి అందిన 23 ఫిర్యాదులను స్వీకరించారు. ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్స్ / సీడిఇడబ్ల్యూ కేంద్రాలు భార్యాభర్తల వివాదాల పరిష్కారంలో 22 కుటుంబాలను తిరిగి కలిపి వారి జీవితాల్లో కొత్త వెలుగులను నింపారు. సైబరాబాద్ పరిధిలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, షీ టీం బృందాలు ఈ వారంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా మొత్తం 7229




మంది పాల్గొన్నారు. ముఖ్యంగా మానవ అక్రమ రవాణా, బాలల అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాల కార్మికులు, వేధింపులు, సామాజిక మాధ్యమాల్లో వేధింపులు, సైబర్ బెదిరింపులు, సైబర్ మోసాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. మహిళల హెల్ప్‌లైన్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, డయల్ 100, నేరాలు 1930 వంటి సేవల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేశారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ ముత్యాల ముగ్గుల పోటీలు

శేరిలింగంపల్లి, డిసెంబర్ 20 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా ఈరోజు ఆర్ బి ఆర్ కాంప్లెక్స్ 4త బ్లాక్, లింగంపల్లి బాపునగర్ నందు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ " పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు"శ్రీ అని అన్నారు. "ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరం కూడా మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము" అని అన్నారు. " ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపుపిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటిలోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీరక భంగిమలలో పనిచేయవలసి ఉంటుంది. ఈ వ్యాయామ ప్రక్రియ వలన





మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు" అని అన్నారు. పోటీలలో విజేతల ఎంపికలో శ్రీమతిఉమాచంద్రశేఖర్ మరియు విజయలక్ష్మి జడ్జీలుగా వ్యవహరించారు. ఈ పోటీలలో 75 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాళ్ళు శ్రీమతి కస్తూరి , శ్రీమతి తన్వీర్ బేగం మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి , శివరామకృష్ణ , చంద్రశేఖర్ , శ్రీమతి రమ్య తదితరులు పాల్గొన్నారు.ఖ

# ఏసీబీ వలలో వనపర్తి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి

వనప జిల్లాలో ఓ అవినీతి అధికారి అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. వనపర్తి జిల్లా వ్యవసాయ అధికారిగా పనిచేస్తున్న పుప్పాల ఆంజనేయులు గౌడ్ లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.వివరాల్లోకి వెళితే, ఒక రైతుకు యూరియా బస్తాలు సరఫరా చేసేందుకు గాను ఆంజనేయులు గౌడ్ రూ.20,000 లంచం డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా ఇప్పటికే బాధితుడి నుంచి రూ.3,000 అడ్వాన్స్‌గా తీసుకున్నారు. మిగిలిన మొత్తంలో నుంచి రూ.10,000 నగదును తీసుకుంటున్న సమయంలో, ముందుగా సమాచారం అందుకున్న ఏసీబీ అధికారులు ఆయనను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

# టీఎస్ యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

మాడ్గుల డిసెంబర్ 20 నిజం చెపుతాం): మాడ్గుల మండల కేంద్రంలో టీఎస్ యుటిఎఫ్ విస్తృత కార్యవర్గ సమావేశం శనివారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ మేరకు 2026 విద్యా సంవత్సరపు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మాడ్గుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు దేవయ్య చెప్పారు. అధ్యక్షులుగా ఎం దేవయ్య, ఉపాధ్యక్షులుగా భగవంత్,ప్రధాన కార్యదర్శిగా కే గణేష్, కోశాధికారిగా శంకర్, మహిళ ఉపాధ్యక్షులుగా కే లక్ష్మి,మాడ్గుల కాంప్లెక్స్ ఇన్ ఛార్జ్ గా భగవంతు,ఇర్విన్ కాంప్లెక్స్ ఇన్ ఛార్జ్ గా బాలు నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాపై నమ్మకం ఉంచి యుటిఎఫ్ కార్యవర్గంలో అవకాశం కల్పించినందుకు కమిటీ సభ్యులు జిల్లా



కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు కమిటీ నియమ నిబంధనలకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని..

**- శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.**

శేరిలింగంపల్లి, డిసెంబర్ 20 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి డివిజన్ లోగల సుదర్శన్ నగర్ కాలనీలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ భాస్కర్, వాటర్ వర్క్స్ మేనేజర్ సందీప్ కుమార్, స్థానికవాసులతో కలిసి పలు సమస్యలపై, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై పర్యటించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. నేరుగా ప్రజలతో మాట్లాడి స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రధాన సమస్యలుగా ఉన్న వాటిని వెంటనే పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తానని వారికి హామీ ఇచ్చారు. గతంలో పలు కాలనీల్లో కనీస వసతులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్న చాలా కాలనీలకు కార్పొరేటర్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎమ్మెల్యే సహకారంతో డివిజన్ లో మౌలిక సదుపాయాలు ఇతర మెరుగైన సౌకర్యాలు కల్పించామని తెలిపారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని, ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, సుదర్శన్ నగర్ కాలనీ జనరల్ సెక్రటరీ





శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ నిర్మల్ కుమార్, ట్రెజరర్ సుధాకర్, జాయింట్ సెక్రటరీ కోటేశ్వర్ రావు, కాంక్రీట్ డెస్టినా అపార్ట్మెంట్స్ ప్రెసిడెంట్ పవన్, హానరరీ ప్రెసిడెంట్ వెంకటయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ రాజేంద్ర చారీ, వెంకటేశం, సుబ్రహ్మణ్యం, వాణి, మానస, మాట్రిక్స్ యూత్ మెంబర్స్ కోటేశ్వరరావు, రంజిత్, సిద్ధార్థ్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలి

**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూదిని శ్రీనివాస్ రెడ్డి..**

మాడ్గుల డిసెంబర్ 20(నిజం చెపుతాం): గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూదిని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఇర్విన్ సర్పంచ్ బావండ్లపల్లి కోటయ్య,1వార్డు నెంబర్ పల్లేటి రాములు 2వ వార్డ్ మెంబర్ బావండ్లపల్లి నరేష్ లను కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూదిని శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ క్షేతంలో శనివారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన యువ పాలకవర్గం గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని సూచించారు.ఈ




కార్యక్రమంలో బావండ్ల పల్లి అశోక్,బావండ్ల పల్లి మధు తదితరులు ఉన్నారు.

# ప్రాథమిక పాఠశాలలో ఇబ్బంది పడుతున్న ఉపాధ్యాయులు విద్యార్థులు

వంగూర్ డిసెంబర్20(నిజంచెపుతాం)నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో టాయిలెట్స్ లేక ఉపాధ్యాయులు ,విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. శనివారం ప్రాథమిక పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్ ఉండడంవల్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అందులో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు టాయిలెట్స్ లేక ఇబ్బంది పడుతూ, ఒకే టాయిలెట్స్ లో విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఒకరి తర్వాత ఒకరు వాడుకుంటున్నారు. గతంలో ఈ స్కూల్ కి బాత్రూమ్స్ మంజూరైన ఇంకా వాటిని కంప్లీట్ చేయకుండా ముందుగానే గత ఆరు నెలల కిందనే గ్రామపంచాయతీ నుండి నిధులు తీసుకున్నారు. కాంట్రాక్టర్ ఎర్ర తిరుమలయ్య బాత్రూమ్స్ లాక్ వేసుకుని స్కూలు ఉపాధ్యాయులకు ఇవ్వకుండా వాటి కనెక్షన్ కూడా నిలిపివేశారు. దానికిగాను ఏఈ మణిపాల్ కు చెప్పినా కూడా స్పందించడం లేదని విద్యార్థు




తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఈ విషయం తెలుసుకొని ఎంపీడీవో గారు తక్షణమే వారి పైన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఇండియా ఛాలెంజ్.

**-మాజీ కార్పొరేటర్ నవత రెడ్డి.**

శేరిలింగంపల్లి, డిసెంబర్ 20 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా చందనగర్ లోని అయ్యప్ప స్వామి దేవాలయం లో అయ్యప్ప భక్తులతో కలిసి మొక్కలు నాటిన మాజీ కార్పొరేటర్ నవత రెడ్డి , గురుస్వామి సత్యం, ప్రసాద్ స్వామి. నవతా రెడ్డి, ప్రసాద్ స్వామి మాట్లాడుతూ మొక్కలు నాటే పవిత్ర కార్యక్రమం లో అయ్యప్ప స్వాములతో కలిసి పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. మొక్కలు నాటడం ప్రతీ ఒక్కరి బాధ్యతగా చేపట్టాలని మొక్కలు పెట్టడమే కాదు వాటిని రక్షించే బాధ్యత కూడా మన యువతరం మీద ఉంది అన్నారు. రేపటి తరాలకు మనం ఇచ్చే ఆస్థి మంచి వాతావరణం అని అన్నారు. ఇంతటి గొప్ప అవకాశం కల్పించిన మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రాష్ట్ర కోర్డినేటర్ గర్రెపల్లి సతీష్, శ్రీకాంత్, మల్లారెడ్డి, సంగారెడ్డి, నగేష్ రెడ్డి,రాజు, సునీత, అనంత్ రెడ్డి అయ్యప్ప స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# డి కొత్తపల్లిలో విజయోత్సవ ర్యాలీ...





**- గ్రామ ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో ఎర్రజెండాలతో, నినాదాలతో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్న వైనం**

**- సిపిఐ (ఎం.ఎల్ ) న్యూ డెమోక్రసీ అభ్యర్థి సంధ్య గోవర్ధన్ విజయం పట్ల సంబరాలు**

నాగారం డిసెంబర్ 20. నిజం చెపుతాం నాగారం మండల పరిధిలోని డి కొత్తపల్లి గ్రామంలో ఇటీవలే జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సి పి ఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ బలపర్చిన అభ్యర్థి దోమలపల్లి సంధ్య గోవర్ధన్ విజయం సాధించడం తో శనివారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అందరినీ కలుపుకొని పోవాలన్నారు. ఎలాంటి బేధాభిప్రాయాలు అందరు గ్రామ అభివృద్ధికి సహకరించి అమూల్యమైన సలహాలు ఇవ్వాలని సూచించారు. ర్యాలీ సమయం లో ఎర్ర జెండాలు తో గ్రామం ఎరుపెక్కింది. నాయకులు కార్యకర్తలు ఉత్సాహం తో ర్యాలీ లో పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ కె ఎం ఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వి. కోటేశ్వర్ రావు సి పి ఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారి డేవిడ్ కుమార్ పి వై ఎల్ రాష్ట్ర నాయకులు ఇరుగురు సాగర్ అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి సి పి ఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు సంపేట కాశయ్య పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కిరణ్ సి పి ఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ సీనియర్ నాయకులు యానాల సుధాకర్ రెడ్డి బయ్యం లింగయ్య సంపేట కృష్ణమూర్తి దిగోజు పోతులూర చారి నాగేష్ వెంకన్న ఉపసర్పంచ్ చింతలచెరువు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పొగమంచుతో జాగ్రత్త సురక్షితంగా గమ్యస్థానం చేరండి -జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.



నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 20 ( నిజం చెపుతాం)వాతావరణంలో పొగమంచు తీవ్రత పెరగటంతో వీలైనంత వరకు వాహనదారులు రాత్రి, తెల్లవారుజామున ప్రయాణాలు చేయద్దని, అత్యవసరమైనచొ వాహనాలను నెమ్మదిగా, సురక్షితంగా నడిపి తమ గమ్యస్థానాలకు చేరాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జిల్లా ప్రజలకు ఒక ప్రకటనలో తెలిపారు.వాతావరణంలో పొగమంచు తీవ్రత పెరగడం కారణంగా జరిగిన రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో జిల్లా ప్రజలు రాత్రి, తెల్లవారుజా మున దట్టమైన పొగమంచు కారణంగా రహదారులపై ఎదురుగా వచ్చే వాహనాలు, పాదాచారులను గుర్తించడం, వీక్షించే సామర్థ్య తక్కువుగా వుంటుంది. ఈ సమయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశాలు ఉన్నందున, ప్రజలు అత్యవసరమైతే తప్ప ఈ సమయాల్లో ప్రయాణాలనుమానుకోగలరని ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అలాగే పొగమంచు ఎక్కువగా ఉండే సమయం లో వాహనాలు నడుపు తున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఎస్పీ సూచిం చారు. వాహనాలను వేగంగా నడపొద్దని, వాహనదారులు శ్రద్ధతో, నిదానంగా ప్రయాణించాలి. తక్కువ వీక్షించే సామర్థ్య కారణంగా ఇతర వాహనాలు, పాదచారులు, మలుపులు, రోడ్డు విభాగాలు సరిగా కనిపించక ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున, హెడ్ లైట్లను లో బీమ్ లో ఉంచి, ఫాగ్ లైట్లను వాడాలని సూచించారు.అత్యవసర సమయాల్లో ప్రయాణం తప్పనిసరి అయితే వాహనాల స్థితిని ముందుగానే తనిఖీ చేసుకోవంతో పాటు ముఖ్యంగా బ్రేకులు, లైట్లు, టైర్లు సరిగా ఉన్నాయో లేదో సరి చూసుకోవాలని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం, ఆకస్మికంగా ఓవర్ టేక్ చేయడం, ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించడం, మద్యం సేవించి వాహనాలు నడపరాదనీ పేర్కొన్నారు. పోలీసుల సూచనలతో పాటు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ వాహనదారులు వారి గమ్యస్థానాలకు క్షేమంగా చేరుకోవడమేప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ వెల్లడించారు.

# శ్రీ నారాయణ ఉన్నత పాఠశాలలో ఇంటర్నేషనల్ ఫ్యాషన్ డిజైన్ షో మరియు డాక్టర్ డే






నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 20 ( నిజం చెపుతాం)శ్రీ నారాయణ ఉన్నత పాఠశాలలో శనివారం యాక్టివిటీ లో భాగంగా ఇంటర్నేషనల్ ఫ్యాషన్ డిజైన్ షో మరియు డాక్టర్స్ డే కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థులు చాలా సులువుగా పాల్గొని తమ తమ నైపుణ్యాన్ని ప్రదర్శించడం జరిగింది. ఫ్యాషన్ డిజైన్ లో భాగంగా వివిధ దేశాలకు చెందిన వస్త్రాలను ధరించి చాలా ఆకర్షనీయంగా ఫ్యాషన్ డిజైన్ షో లో ప్రవేశించడం జరిగింది. కార్యక్రమంలో విద్యార్థుల యొక్క నృత్య ప్రదర్శన చూపరులకు ఆకర్షణీయంగా మారింది. మధ్యాహ్నం కార్యక్రమంలో డాక్టర్స్ డే లో విద్యార్థులు వివిధ రోగాలకు సంబంధించి వైద్యులు తమ యొక్క జ్ఞానాన్ని ప్రదర్శించడం జరుగుతుంది. ఇటువంటి కార్యక్రమంలో విద్యార్థులు చాలా చురుకుగా పాల్గొన్నందుకు పాఠశాల కరస్పాండెంట్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




# ఫణిగిరి లో కాంగ్రెస్ శ్రేణుల హర్షాతిరేకాలు



**- సర్పంచ్ గా ఎర్ర సావిత్రి యాదగిరి, ఉప సర్పంచ్ గా వల్లాల భాను ప్రకాష్ యాదవ్ ఎన్నిక**

నాగారం డిసెంబర్. 20. నిజం చెపుతాంనాగారం మండలం ఫణిగిరి గ్రామ సర్పంచ్ గా ఎర్ర సావిత్రి యాదగిరి, ఉప సర్పంచ్ గా వల్లాల భాను ప్రకాష్ యాదవ్ మరియు వార్డ్ మెంబర్స్ ఎన్నిక కావడంపై మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించడం సంతోషకరమని తెలిపారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల కరుణాకర్ మాట్లాడుతూ ఫణిగిరి గ్రామంలో ప్రజాస్వామ్య విలువలు మరింత బలపడినట్టుగా ఈ ఫలితాలు చాటుతున్నాయని అన్నారు. గ్రామ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో సర్పంచ్, ఉప సర్పంచ్ సమన్వయంతో పనిచేసి ఫణిగిరిని ఆదర్శ గ్రామముగా తీర్చిదిద్దాలని ఆకాక్షించారు. కాంగ్రెస్ పార్టీ హామీలను ప్రజలు విశ్వసించి గెలుపునిచ్చారని, ఈ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేయాలని పార్టీ శ్రేణులు సూచించారు. గ్రామాభివృద్ధి దిశగా ప్రజల భాగస్వామ్యంతో ముందుకెళ్లాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు

# ఆరోగ్యమే మహాభాగ్యము ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు విజయ



నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 20 ( నిజం చెపుతాం)జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో స్కూల్ ఆఫ్ డైరెక్టర్ హైదరాబాద్ వారి ఆదేశానుసారంగా తల్లిదండ్రుల సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు విజయ మాట్లాడుతూ పోషణ ఆహారోత్సవము గురించి విద్యార్థి తల్లిదండ్రులతో చర్చించడం జరిగింది. విద్యార్థులకు స్థానికంగా దొరికే పండ్లు కూరగాయలు మరియు ఆకుకూరలను పిల్లలు ఆహారంతో పాటు ఎలా అందించాలో దానివల్ల పోషణ ఎలా పెరుగుతుందో వివరించడం జరిగింది విద్యార్థులకు జంక్ ఫుడ్ పెట్టకుండా స్థానికంగా దొరికే పండ్లు అల్లనేరడే దానిమ్మ జామ పండ్లను విద్యార్థులకు ఇచ్చిన వారికి రక్తహీనత తగ్గుతుందని అలసట తగ్గుతుందని ఉల్లాసంగా ఉత్సాహంగా ఉంటారని తెలియజేశారు విద్యార్థులకు ఇష్టమైనటువంటి వంటకాలను చేయాలని తెలియజేశారు విద్యార్థి తల్లిదండ్రులతో ఆహార పదార్థాల గురించి చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మధుసూదన్ రావు హెచ్ భాను ప్రకాష్ ప్రతాప్ నరసింహ నిర్మల శశిరేఖ మంగళ శిరీష శ్రీదేవి మరియు తల్లిదండ్రులు ఈ సమావేశంలో పాల్గొన్నారు

# గ్రూప్ 3 ఉద్యోగం సాధించిన నర్సింగ్ విజయ్ కి ఘనంగా సన్మానం

హుజూర్ నగర్ డిసెంబర్ 20 నిజం చెపుతాం న్యూస్ ఇటీవల వెలువడిన గ్రూప్3 ఫలితాలలో ఉద్యోగం సాధించిన నర్సింగ్ విజయ కి ఈరోజు స్థానిక హుజూర్నగర్ లో టౌన్ హాల్ నందు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ రావు శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది, కష్టపడి చదివి అనుకున్న ఉద్యోగాన్ని ప్రతి విద్యార్థి సాధించాలని తల్లిదండ్రుల కన్న కలలు నెరవేర్చి సమాజంలో మంచి ఉన్నత స్థాయిలో ఉండాలని ఆయన మాట్లాడారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీపట్టణ ఉపాధ్యక్షులు 14వ వార్డు ఇంచార్జ్ కోలపూడి యోహాను ఉత్తమ్ సార్ సోషల్ మీడియా కన్వీనర్ కొత్తూరు క్రాంతికుమార్ పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది



# తెలుగువారి ఆత్మ గైరవం కాపాడుకొందాం



**- ప్రత్యేకించి పొట్టి శ్రీరాములు పేరుమీద"అమరజీవి" జలధార పెట్టడానికి కారణం అదే..!**

**- ఉమ్మడి తూర్పుగోదావరి లో జరిగిన సభలో ఉప ముఖ్యమంత్రి పవన్ వెల్లడి..**

నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో):ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా, నిడదవోలు నియోజకవర్గం, పెడవలి లో జరిగిన భాహిరంగ సభలో ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తెలుగువారి ఆత్మ గైరవం కాపాడుకోవడం కోసమే,ప్రత్యేకించి అమరజీవి పొట్టి శ్రీరాములు పేరుమీద "జలధార"పేరుతో పేరు పెట్టడం జరిగిందని పేర్కొన్నారు. నాకు చాలా ఇష్టమైన నాయకులు మన తెలుగునాట బూర్గుల రామకృష్ణారావు.ఆయన తెలంగాణ ముఖ్యమంత్రిగా పని చేసి తెలుగువారంతా ఏకం కావాలని తను స్వచ్ఛందంగా పదవి దిగిపోయి ఆంధ్రప్రదేశ్ ఉమ్మడిగా ఏర్పడటానికి పదవి త్యాగం చేశారని,ఇంకొకరు అమరజీవి పొట్టి శ్రీరాములు వారని,తెలుగువాడి ఉనికి లేని రోజున మద్రాస్ ప్రెసిడెన్సీలో ఉన్న రోజుల్లో, తెలుగు వారిని గోల్టీలు అని సంబోధించే సమయంలో తెలుగువారి ఆత్మగౌరవం కోసం, తెలుగు రాష్ట్రం ఏర్పాటు కోసం ప్రాణ త్యాగం చేసిన వ్యక్తులని,అమరజీవి జలధార ప్రాజెక్ట్ శంకుస్థాపన కార్యక్రమంలో గౌరవ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొని వ్యాఖ్యానించారు. ఒకసారి పొట్టి శ్రీరాములు గారి జయంతి నాడు విగ్రహానికి దండ వేసి నివాళులు అర్పిద్దాం అంటే ఆయన విగ్రహం ఎక్కడా కాన రాలేదని, ఎక్కడో ఒక ఆర్యవైశ్య సత్రం దగ్గర ఉందని, అక్కడికి వెళ్లి, అక్కడ పెట్టడం ఏంటి అంటే ఆయన ఆర్య వైశ్య కులానికి చెందిన వారు అందుకే అక్కడే ఉంటాయి అన్నారని పేర్కొంటూ, ఒక గొప్ప నాయకుడిని ఒక కులానికి పరిమితం చేస్తారా ?ఒక్క కులం కోసం కాదే మన తెలుగు రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికోసం ఆయన ప్రాణ త్యాగం చేస్తే మనం ఇచ్చిన వారికి గైరవం ఇదా..! అని,అమరజీవి జలధార ప్రాజెక్ట్ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన చెపుతూ ఉభయ గోదావరి జిల్లాలలో లభ్యం అవుతున్న నీరు, సముద్రం లోకి నీరుగారి పోకుండా, అయిదు జిల్లాలకు త్రాగునీరు అందించే దిశగా వాటర్ గ్రిడ్ ప్రోజెక్ట్ కార్యక్రమం క్రింద 7,910 కోట్లు ఖర్చు చేస్తూ, దీని ద్వారా 1.20కోట్ల మంది ప్రజల దాహర్తి తీర్చే దిశగా కూటమి ప్రభుత్వం నడచుకొంటూ, 2027నాటికి వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్ రూపణలో దిశ నిర్దేశం చేసామని ఆయన పేర్కొన్నారు.కొందాం




# ఈనెల 23వ తేదీన బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని జయప్రదం చేయండి

ఈనెల 23వ తేదీ ఉదయం 10 గంటలకు హైదరాబాదులోని మగ్దూమ్ భవన్ లోని రాజ్ బహదూర్ గౌర్ హాల్ నందు జరగనున్న బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు . శనివారం నాడు వారు హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో... ఇటీవల ముగిసిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో పాలక పార్టీలు ప్రధాన ప్రతిపక్ష పార్టీలు మోసం చేసినప్పటికీ బీసీలు వారి మోసాన్ని బద్దలు కొట్టి దాదాపు 50% స్థానాల్లో గెలవడం హర్షనీయమని ముఖ్యంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన మాదిరిగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించకపోయినప్పటికీ బీసీ బిల్లు ఆమోదం పొందకుండా బిజెపి పార్టీ వారు మోకాలడ్డినప్పటికీ, బిఆర్ఎస్ పార్టీ వాళ్లు గోడ మీది పిల్లి చందంగా ప్రవర్తించినప్పటికీ కేవలం బీసీలకు 17 శాతమే స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కేటాయించినప్పటికీ జనరల్ స్థానాల్లో కూడా బీసీలు విజయ బావుటా ఎగరవేసి బీసీల ఐక్యతను చాటడం ఎంతో గర్వకారణమని ఇప్పటికైనా పాలకులు కళ్ళు తెరిచి రానున్న ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు అడ్డు చెప్పకుండా ఉండాలని, అదేవిధంగా జనవరి 18 జరగనున్న సిపిఐ శత వార్షికోత్సవ కార్యక్రమం విజయవంతం చేయడానికి బీసీ హక్కుల సాధన సమితి పోషించాల్సిన పాత్ర గురించి మరియు తెలంగాణలోని అన్ని జిల్లాల్లో సంఘ నిర్మాణం గురించి చర్చించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. కావున 23వ తేదీ ఉదయం 10 గంటలకు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయోత్సవం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు





# పేదింటి మహిళలకు వంటగ్యాస్ సిలిండర్ 500 హామీ మాయం...



**- అల్లాడి జయరాజు**

భద్రాచలం డిసెంబర్ 25 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:స్థానిక ఏఎంసీ కాలనీ నందు దళిత ప్రజా సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి దళిత ప్రజా సంఘం జిల్లా అధ్యక్షులు అల్లాడి జయరాజ్ మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం అయ్యిందని, పేదంటి మహిళలకు 500 రూ.కి వంట గ్యాస్ సిలిండర్ ఇస్తామని ఇచ్చిన హామీ పథకం హామీగానే మిగిలింది అని అన్నారు. పేదల సంక్షేమం కోసం ఏర్పడ్డ ప్రభుత్వం పేదలను మరింత పేదలుగా చేస్తోందని ఆయన అన్నారు. గ్యాస్ ధరలు రోజు, రోజు కు పెరుగుతుంటే పేద మహిళలు పాత రోజు లానే కట్టెల పొయ్యినే నమ్ముకోవాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. ప్రభుత్వం,ప్రజా ప్రతినిధులు, అధికారులు పేద మహిళల కష్టాలు అర్థం చేసుకొని పేద మహిళలకు ఇస్తామన్న 500రూ కి వంట గ్యాస్ సిలిండర్లు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. లేని పక్షంలో పేద మహిళలకు అండగా దళిత ప్రజా సంఘం అధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో యేసు, శాంతి,కనక రాజ్,రాజు, శ్యామ్, పర్ల రామకృష్ణ, నరేష్, ఏసు, తదితరులు పాల్గొన్నారు.